# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 04, మే 2025 | 16 పేజీలు




2వ పేజీలో...


## దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

### దేశం గర్వించేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

### రూ.21 వేల కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

# ఎడ్యుకేషన్.. యాడ్ ఏజెన్సీ మాఫియాపై.. నిఘా..!




### నిఘా విభాగాల దర్యాప్తు ఆరంభం

### వార్త కథనాలకు స్పందించిన దర్యాప్తు యంత్రాంగం

ఖమ్మం కేంద్రంగా కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకొని 500 కోట్ల ఆర్థిక లావాదేవీలకు పాల్పడుతున్న నేపథ్యంలో యాడ్ ఏజెన్సీలు జిఎస్టి, ఇన్ కం టాక్స్ లు చెల్లించకుండా బ్లాక్ దందా కు పాల్పడుతున్న వ్యవహారంలో నిఘా విభాగాల దర్యాప్తు సంస్థలు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు.

ఖమ్మం, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా వార్త దినపత్రికలో యాడ్ ఏజెన్సీల మాయాజాలం, నిద్ర వ్యవస్థలో జీఎస్టీ, ఇన్కమ్ ట్యాక్స్ యంత్రాంగం, కోట్ల రూపాయలు దోచుకుంటున్న ప్రైవేటు విద్యాసంస్థలు యాడ్ ఏజెన్సీలు అనే కథనాలు ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే..

2వ పేజీలో...

# ప్రాణం ఖరీదు రూ.7.50 లక్షలు

### హాస్పటల్లో కాలం చెల్లిన మందులు సూదులు...

### హాస్పటల్ని తనిఖీ చేసినడిప్యూటీ డిఎంహెచ్ఓ తనిఖీల్లో వెలుగు చూసిన నిజాలు..

16వ పేజీలో...







## ఎడ్యుకేషన్.. యాడ్స్ ఏజెన్సీ మాఫియాపై నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

కాగా వరుస కథనులకు స్పందించిన నిఘా విభాగాల దర్యాప్తు సంస్థలు ప్రైవేట్ విద్యా సంస్థలు, యాడ్ ఏజెన్సీ ల ఆర్థిక లావాదేవీల పై క్షేత్రస్థాయిలో శనివారం దర్యాప్తు చేపట్టారు. కోట్లాది రూపాయల పత్రిక ప్రకటనల లావాదేవీలకు సంబంధించి ఎటువంటి జీఎస్టీ గాని ఇన్కమ్ ట్యాక్స్ చెల్లింపులు గాని లేకుండా గత అనేక సంవత్సరాలుగా బ్లాక్ మనీ దందాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న వ్యవహారంపై నిఘా విభాగాలు గుట్టుగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టడం విశేషం.

విద్యార్థుల తల్లిదండ్రులు కాయ కష్టం చేసి చెమటోడ్చి సంపాదించిన సొమ్ము ను లక్షలకు లక్షలు ఫీజులు పెంచి నాణ్యమైన విద్య అందించకుండా ర్యాంకుల పేరుతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసాలకు గురిచేస్తూ ప్రత్యేక ప్రకటనలు జారీ చేస్తూ విద్యను ఆర్థిక వ్యాపారంగా నడుపుతున్న కొన్ని ప్రైవేటు విద్యా సంస్థల నిర్వాహకుల వివరాలను, యాడ్ ఏజెన్సీ ల నిర్వాకంపై వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

గత అనేక సంవత్సరాలుగా భవనాలకు భవనాలు నిర్మిస్తూ, గల్లీ గల్లీ నా బ్రాంచీలు ఏర్పాటు చేసి, అందిన కాడికి ఫీజులు పెంచి, వేలాది మంది విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో పాఠశాలలో చేరిన వారి వివరాలను గోప్యంగా ఉంచి తక్కువ మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు తప్పుడు లెక్కలు చూపుతూ లక్షల లక్షలు ఫీజులు పెంచుతూ ఎడ్యుకేషన్ మాఫియాగా తయారైన వ్యవహార శైలిపై కూపీ లాగుతున్నారు. అదేవిధంగా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం, వ్యవస్థలను మేనేజ్ చేయటం, విద్యాశాఖ అధికారులను గుప్పెట్లో పెట్టుకోవడం తప్పుడు బిల్లులు చూపిస్తూ యాడ్స్ ప్రకటనలు జారీ చేయటం వంటి అనే అంశాలపై వివరాలు సేకరించడం విశేషం. ఒకే యాడ్ ఏజెన్సీ కి కోట్లాది రూపాయల ప్రకటనలు ఇవ్వడం వాటికి సంబంధించిన జీఎస్టీ బిల్లులు జగనామం పెట్టడం , విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు లెక్కకు చూపించకపోవడం వంటి ఆర్థిక అంశాలపై క్షుణ్ణంగా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది. గల్లీ గల్లీ నా బహుళ అంతస్తులను అద్దెకు తీసుకొని కనీసం విద్యాసంస్థల పేరు కూడా కనిపించకుండా బోర్డు లేకుండా విద్యను వ్యాపారంగా నడుపుతున్న సంబంధిత విద్య సంస్థలపై వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

విద్యను వ్యాపారంగా చేసుకొని కోట్ల రూపాయలు గడిస్తున్న సంబంధిత విద్యాసంస్థలు, వాటి కున్న అనుమతులు ఎన్ని ? అనుమతులు లేకుండా కొనసాగుతున్న విద్యాసంస్థలు ఎన్ని ఉన్నాయి? ఎంతమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు? వారి నుంచి వసూలు చేసిన ఫీజుల రూపాయల సొమ్ము ఎం? బస్సు లకు ఉన్న ఫిట్నెస్, ఎన్ని అంతస్తులలో విద్య బోధన కొనసాగిస్తున్నారు? ఆయా భవనాలకు ఉన్న లిఫ్టు సౌకర్యాలు, ఫైర్ సేఫ్టీ, ఉపాధ్యాయులకు , ఉపాధ్యాయేతర సిబ్బందికి చెల్లిస్తున్న జీతభత్యాలు ఏ రూపంలో చెల్లిస్తున్నారు? చెక్కుల రూపంలో చెల్లించే సొమ్ము ఎం?. యాడ్ ఏజెన్సీలకు ఆర్థిక లావాదేవీలు ఏ రూపంలో కొనసాగాయి. గత ఐదు సంవత్సరాలుగా జరిగిన ఆర్థిక లావాదేవీల వ్యవహారంపై విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఎడ్యుకేషనల్ సొసైటీ చేయాల్సిన నిబంధనలు ఏ మేరకు అమలు చేస్తున్నారు వాటి సంబంధించిన రెన్యువల్స్ తదితర అంశాలు వివిధ శాఖల అధికారులతో విచారణ చేపట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద ఖమ్మం కేంద్రంగా కొనసాగుతున్న ఎడ్యుకేషనల్ మాఫియా వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీఅంశంగా మారింది. ఓ యాడ్ ఏజెన్సీ వ్యవహరిస్తున్న తీరుకు గుట్టుగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు రోడ్డు పాలు కావలసిన దుస్థితి ఏర్పడిందని సదరూ విద్యాసంస్థల నిర్వాహకులు చర్చించుకోవడం విశేషం.

# దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ

బోనకల్, ప్రభాతవార్త

తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలవనున్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసిందని వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీ మ్మపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్భుతమైన మేధస్సుతో సమాజానికి మానవ వనరులను అందించాలన్నదే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉద్దేశం అన్నారు. సాన పట్టిన వజ్రాల్లాగా తయారుచేసి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విధంగా విద్యా బుద్ధులు చెప్పే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ని డిజైన్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మాదిరిగా దేశంలో ఎక్కడ కూడా ఇలాంటి స్కూల్స్ లేవన్నారు. గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ కబంధ హస్తాలలో కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధికి దూరమైందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకల సదుపాయాలతో కూడిన విద్యా, వైద్యం అందించడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ గా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా బోధన అద్భుత ప్రజ్ఞ పాఠవాలతో ప్రపంచంతో పోటీపడే విధంగా



విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష ్యంతో ఈ స్కూల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని ప్రజా ప్రభుత్వం ప్రకటన చేసినప్పుడు ఇది సాధ్యమేనా? అంటూ టిఆర్ఎస్ హాస్యాస్పదం చేసిందని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని ప్రకటన (టిఆర్ఎస్)మేము చేసినట్లుగానే ఇది కాగితాలకే పరిమితం అవుతుందని టిఆర్ఎస్ భావించిందన్నారు. చిత్తశుద్ధి, సంకల్ప బలంతో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా 58 రెసిడెన్షియల్ స్కూల్స్ ను మొదటి సంవత్సరంలోనే మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడంతో!! పిల్లల భవిష్యత్తే మా బాధ్యతగా భావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మంత్రిమండలి సమిష్టిగా ఆలోచన చేసి అదనంగా మరో 47 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను మంజూరు చేశామని వెల్లడించారు. 21 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయని, ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు క్రికెట్, ఫుట్బాల్ అవుట్డోర్, ఇండోర్ ఆటలకు సంబంధించి క్రీడా ప్రాంగణాలు ఉండే విధంగా దాదాపు 25 ఎకరాల్లో డిజైన్ చేశామని వివరించారు. విద్యార్థులతో పాటు టీచింగ్ స్టాఫ్!! ఉండే విధంగా వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పాఠశాల నిర్వాహణకు సంబంధించి వాటర్, విద్యుత్, సెక్యూరిటీ సిబ్బంది కూడా ఇందులోనే వసతి ఉండేలా డిజైన్ చేశామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్ లు, యాంపీ థియేటర్, సైన్స్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన చేసే అధ్యాపక బృందాన్ని నియమిస్తామన్నారు. ఈ పాఠశాలలో చేరిన విద్యార్థులు 12వ తరగతి వరకు ఇందులోనే చదివి సాన పట్టిన వజ్రాల్లాగా తయారవుతారని అన్నారు. విద్యార్థులకు శరీర ధారుఢ్యం పెరిగే విధంగా కావలసిన పోషకాహారంతో కూడిన డైట్ను అందించడంతో పాటు మేధో సంపత్తి పెరగడానికి కావలసిన విద్యాబోధన ఉంటుందన్నారు.!! తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ దేశానికి రోల్ మోడల్ గా నిలువబోతాయన్నారు. అన్ని రాష్ట్రాలు తెలంగాణకు వచ్చి ఈ పాఠశాలలను సందర్శించి ఇదే తరహాలో విద్యాబుద్ధులు నేర్పాలనే ఆలోచనతో వారి రాష్ట్రాల్లో పాఠశాలల ఏర్పాటుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రోల్ మోడల్ అవుతాయన్నారు. రాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న ప్రతి రూపాయి పోగేసి ప్రజల భవిష్యత్తు కోసం, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందని వెల్లడించారు.

## సమస్య ఉంటే నేరుగా కలువండి

### -జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ బ్యూరో,మే3,ప్రభాతవార్త:

ప్రజలు తమకు సమస్య వస్తే తనను కలిస్తే సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తానని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ అనేది ప్రజలకు సేవచేయడానికి ఉన్న సంస్థ అన్నారు. ప్రతి పౌరుడు తమ సమస్యలు, అభ్యర్థనలు, పిర్యాదులను నేరుగా పోలీస్ అధికారులకు తెలియజేసే హక్కు ఉందని ఇందులో ఎటువంటి మధ్యవర్తులు, సిఫార్సుదారులు అవసరం లేదన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిరోజు విదివిదానాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలను స్వయంగా చెప్పడం ద్వారా సమస్య త్వరితగతిన పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల సౌకర్యార్థం న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో ఎటువంటి భయాందోళన లేకుండా నేరుగా కలసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. పోలీసులు ప్రజల స్నేహితులుగా ఉండే విధంగా వ్యవహరించడమే మా లక్ష్యం అన్నారు.

## భూమి ఉన్న ప్రతీరైతుకు ఈ-ఫార్మర్ రిజిస్ట్రీ

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, మే 3 ప్రభాతవార్త :

భూమి ఉన్న ప్రతీ రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో కూడిన సమాచారంతో ఈ-ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతీరైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు.



వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రకటనలో పేర్కొన్నారు.భూమి ఉన్న ప్రతీరైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతుందని,రెవెన్యూశాఖ ద్వారా సేకరించిన భూయాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ-ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదని, కేవలం రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుందని, పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధిపొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదన్నారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడికి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## డ్రగ్ ఇన్స్‌స్పెక్టర్ జాడెక్కడ.. !!

(పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో మెడికల్ షాపుల దందా అడ్డగోలుగా సాగుతోంది. పుట్టగొడుగుల్లా మెడికల్ షాపులు వెలసి, నిబంధనలు పాటించకుండానే మందుల విక్రయం సాగిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఏ ఒక్క మందుల దుకాణంలోనైనా వారు ఇచ్చే మందులకు సంబంధించి బిల్స్ ఇవ్వడమే మానేశారు. ఇదంతా అధికారి కనుసన్నలలోనే నడిచే ప్రైవేటు వ్యాపారమని చెప్పవచ్చు.డ్రగ్ ఇన్స్ స్పెక్టర్ జాడెక్కడ..బాధితులు మందుల దుకాణాల పై ఫిర్యాదు చేయాలనుకున్నా, డ్రగ్ ఇన్స్ స్పెక్టర్ ను కలవాలంటే సాధ్యపడటం లేదని వాపోతున్నారు.అసలు ఎన్ని మెడికల్ దుకాణాలున్నాయో అధికారికంగా ఇవ్వడానికి కూడా వెనుకాడుతున్నారంటే సదరు అధికారి అనుమతి లేని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని దుకాణాలకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏ ప్రభుత్వ అధికారి అయినా నెలలో ఒకటి రెండు రోజులు కనిపించకపోవడం సహజమైతే ఔషధ నియంత్రణ అధికారి మాత్రం సంవత్సరంలో రెండు, మూడు రోజులు కనిపిస్తే అదే గొప్ప అని చెప్పవచ్చు. ప్రజల ఆరోగ్యానికి నేరుగా సంబంధం ఉన్న మందుల వ్యాపారంపై అధికారుల నిర్లక్ష ్యమేంటి అని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాన్ని హరించే ఈ అక్రమ వ్యాపారాన్ని ఆపాలని, సంబంధిత అధికారులు సమర్థవంతంగా స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నానమ్మకు తలకొరివి పెట్టిన మనుమరాళ్లు...

## - అందరినీ కంటతడి పెట్టించిన సంఘటన

## - అన్ని తామై నిలిచిన మనుమరాళ్లు

టేకులపల్లి/కొత్తగూడెం క్రైం, మే 3- ప్రభాతవార్త:

ప్రస్తుతం మారుతున్న సమాజంలో కుమారుడు, కుమార్తె అనే బేధాలు లేవు అని చాటి చెప్పడానికి బుధవారం జరిగిన సంఘటనే నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని చెప్పవచ్చు. తమను పెంచి పోషించి తమ తండ్రి తమ చెయ్యి విడిచిపెట్టి వెళ్లిపోయినా కానీ అన్ని తానై పెంచి తమకు విద్యాబుద్దులు నేర్పించి తమకు వివాహాలు జరిపించిన నానమ్మ రుణం తీర్చుకున్నారు ఆ ఐదుగురు అక్కాచెల్లెళ్లు. తమకు తమ్ముడు లేకపోయినా కానీ తామంతా ఒక్కటై ముందుకొచ్చారు. అంత్యక్రియలకు పూనుకున్నారు. ఆ ఐదుగురు అక్కాచెల్లెళ్లు అందరూ కలిసి తమ నానమ్మ రుణం తీర్చుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం దాసుతండాకు చెందిన బానోతు సొట్టి గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ బుధవారం కన్నుమూసినది. ఆమెకు ఒక్కగానొక్క కొడుకు బానోతు సర్జన్ 2001లోనే మరణించడం జరిగింది. ఇతనికి ఐదుగురు ఆడపిల్లలు. అయిదుగురు ఆడపిల్లలు ఎంతో కష్టపడి గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగి ఉన్నారు. మీరు మీరు నాయనమ్మ అంత్యక్రియలు ప్రపంచానికి ఆడవాళ్లు ఏ విషయంలో కూడా



తక్కువ కాదని చాటి చెప్పినారు వారి నాయనమ్మ అనారోగ్య సమస్యతో మరణం చెందడం ద్వారా ఐదుగురు అమ్మాయిలు మగవారి దీటుగా వారే అంత్యక్రియలు నిర్వహించి వారి నాయనమ్మకి దహనం చేసినారు ఆడవాళ్లు ఏ విషయంలో తక్కువ కాదని అన్ని విషయాల్లో మగవారికి దీటుగా ఈ ప్రపంచాన్ని ముందు నడిపిస్తున్నారని తెలియజేయుచు ఈరోజు చరిత్రలోనే ఒక మలుపురాయిక భావించి ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని ఎంతో అభినందించారు ఇలాంటి ఆడపిల్లలు సమాజంలో ఉండటం ద్వారా ప్రపంచంలోనే అందరూ ఆడపిల్లలు ఈ ధైర్యంగా ఉంటే మహిళలపై జరుగుతున్న ఎన్నో అరాచకాలనుండి బయటపడవచ్చని స్థానికులు భావిస్తున్నారు ఐదుగురిని టేకులపల్లి మండలంలోని స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బకు వృద్ధురాలు అలివేలమ్మ మృతి

నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామంకు చెందిన చిన్నబోయిన అలివేలమ్మ (65) శనివారం వడదెబ్బకు గురై మృతి చెందింది. ఈ సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మృతురాలు అలివేలమ్మ మృతదేహంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ట్రాలీ ఆటో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కమలాకర్, నాయకులు ఖమ్మం రామకృష్ణ, పిట్టల సూరిబాబు, మాళోత్ శివ, మామిడి శివ, రాము, సాయి, గోపి, ఉపేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్రవాహనాలు ఢీ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ప్రధాన రహదారిపై శనివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్నాయి. దీంతో ద్విచక్రవాహనం



నడుపుతున్న కాటాయిగూడెం గ్రామానికి చెందిన మీ సేవా నిర్వాహకుడు, అతని భార్యకు మరియు వేరే ద్విచక్రవాహనదారుడు నడికుడి గ్రామానికి చెందిన వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. మీ సేవా నిర్వాహకుడికి కాలు విరిగింది. క్షతగాత్రులను లక్ష్మీనగరంలో ప్రాథమిక చికిత్స నిర్వహించి 108 ద్వారా మెరుగైన వైద్యం కోసం భద్రాచలం తరలించారు.

## పోలీసులకు చిక్కిన దొంగలు..

### - కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు...

సత్తుపల్లి మే 3 ప్రభాతవార్త :



జల్సా లకు అలవాటు పడి చేసే పనిని వదిలేసి సులభంగా డబ్బు సంపాదించాలని ఆలోచనతో దొంగతనాలకు అలవాటు పడి జైలుకెళ్లి వచ్చినప్పటికీ తీరు మారని ఇద్దరూ దొంగలు పోలీసులకు చిక్కారు. సత్తుపల్లి సిఐ టి కిరణ్ తెలిపిన వివరాలు ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. కృష్ణాజిల్లా విజయవాడ సమీపంలోని పాయకాపురం గ్రామానికి చెందిన దేవరకొండ రాంబాబు విజయవాడలో పూలు అమ్ముకుంటూ కొన్ని రోజులు లారీ క్లీనర్ గా పనిచేస్తూ చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేయటానికి పాల్పడ్డాడు. 1989 నుంచి దొంగతనాలు చేస్తూ దాదాపు 50 కేసులు పైగా వివిధ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి. గుంటూరు జైల్లో ఉండగా 2023 లో పల్నాడు జిల్లాచిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన బొమ్మిన విజయ్ పరిచయం అయ్యి ఇద్దరూ కలిసి దొంగతనాలు చేస్తూ దోచుకున్న సొత్తుని చిలకలూరు పేట చెందిన నాగరాజ్ అనే వ్యక్తికి అమ్ముకొని జల్సాలుగా తిరుగుతూ ఉండేవారు. సత్తుపల్లి పట్టణ సమీపంలో మెట్ట ఆంజనేయస్వామి గుడి వద్ద ఎస్సై వీరేందర్ తన సిబ్బందితో శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో వస్తున్న దేవరకొండ రాంబాబు బొమ్మల విజయ్ లు దిగి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని విచారించగా పై విషయాలు తెలిశాయని సీఐ కిరణ్ తెలిపారు. దేవరకొండ రాంబాబు 50 కేసులు ఉండగా బొమ్మల విజయ్ 15 కేసుల్లో జైలుకెళ్ళి వచ్చిన పాత నేరస్తులు అని వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు సిఐ కిరణ్ తెలిపారు.

# కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

## - ప్రారంభించిన ఎస్వోటు జీఎం కోటిరెడ్డి

రుద్రంపూర్, మే 3 - ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్‌లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు, బాలికలకు), కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 3వ తారీఖు నుండి 28వ తేదీ వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జివి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా శిక్షణ శిబిరాన్నికి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఓటు జిఎం మాట్లాడుతూ... వేసవి సెలవులలో సింగరేణి ఉద్యోగస్తుల 18 సంవత్సరాలలోపు పిల్లలు (బాలురు, బాలికలు)కు సింగరేణి సంస్థ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి





చిన్నారులకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి, ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అందువల్ల పిల్లలలో క్రీడా స్ఫూర్తితో పాటు వ్యక్తిగత వికాసాన్ని కూడా ఉపయోగకరంగా ఉంటుందని అందువలన ఈ శిక్షణ శిబిరానికి క్రమశిక్షణతో, నిబద్ధతతో శిక్షణ సమయాలలో హాజరై పిల్లలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, హానర్సుల్ సెక్రెటరి ఎండి. ఖలీల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జె.రాంబాబు స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్.సాగర్, కే.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రంపూర్ ప్రిన్సిపాల్ బాలాజీ, స్కూల్ ఆటల అధ్యాపకులు కవిత అలాగే క్రీడలకు శిక్షణ ఇచ్చు శిక్షకులు మరియు క్రీడలను నేర్చుకొనుటకు వచ్చిన పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి సొసైటి అక్రమాలపై సీఈఓ సస్పెన్షన్...

తల్లాడ, మే 03, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటి అక్రమాలపై సొసైటీ సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కోఆపరేటివ్ అధికారి ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల నా బార్డు నిధులతో రైస్ మిల్ షెడ్డును పాలకవర్గం నిర్మించగా గాలి ధుమారానికి నేలకొరగడంతో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు అన్నం కోటిరెడ్డి షెడ్డు నిర్మాణంపై విచారణ జరపాలని ఫిర్యాదు చేయగా జిల్లా కోఆపరేటివ్ అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను విచారణ అధికారిగా నియమించారు. షెడ్డు నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించడం వలన గాలికి షెడ్డు కూలిపోయిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని చేసిన ఫిర్యాదు మేరకు విచారణ అధికారిగా వచ్చిన శ్రీనివాస్ విచారించి రూ. 41 లక్షలకు పైగా అక్రమాలు జరిగినట్లు నివేదిక సమర్పించడంతో డిసిఓ సీఈఓను సస్పెండ్ చేశారు.

# మృతుడి కుటుంబానికి సాయం

గూడూరు, మే 3, ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గుర్రం వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పలువురు మృతుడి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేసారు. అనంతరం బ్రాహ్మణపల్లి శివారులోని ఇప్పలతండాలో దారావత్ బాలుకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును ఆయనకు వీరు అందజేసారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్ సహకారంతో బాలుకు సిఎంఆర్ఎఫ్ నుండి ఆర్థికసాయమందిందన్నారు. ఈ కార్యక్రమంలో జున్నూరు వెంకన్న, బొల్లి సారయ్య, కారింగుల శ్రీను, కుమారస్వామి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పలుగు,పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్

-తట్ట ఎత్తిన అదనపు కలెక్టర్

-ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు

-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





బూర్గంపహాడ్ ,మే 4,ప్రభాతవార్త: ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టేందుకే ఇంకుడు గుంతలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ సచెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన, అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.. వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు.ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు. ఇంకుడు గుంత యొక్క కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు , ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిథిలాల వ్యర్థాలు, చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు.పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు మరియు రెండు తరగతి గదులు జన్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు ను ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సి న సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, మరియు జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నాగినేని ప్రోలు లోని హై స్కూల్ మరియు అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు. అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి యదు సింహరాజు, ఇన్చార్జి ఎంపీఓ బాలయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు ,సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఇటీవల పలు అనారోగ్య సమస్యలకు, ప్రమాదాలకు గురై చికిత్స పొంది వైద్యం చేయించుకున్న బాధితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధికు ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా శనివారం బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...హర్ష యండమూరి రూ.23వేల విలువ చెక్కు మంజూరు కాగా అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా త్రినాధరెడ్డి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా కండ్రపు త్రినాధరెడ్డిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నియమించారు. గతంలో ఆ పార్టీ మండల కార్యదర్శిగా పనిచేసిన దుమ్ముగూడెం గ్రామానికి చెందిన త్రినాధరెడ్డిని ఆ పార్టీ అధిష్టానం మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించింది. తనపై నమ్మకంతో పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను నిర్వర్తిస్తూ, దుమ్ముగూడెం మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, తనకు ఈ పదవి ఇచ్చినందుకు అన్ని విధాల సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఈ నెల 20న జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలి

సారపాక, ప్రభాతవార్త :



ఈ నెల 20వ తేదీన జరిగిపే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం సారపాక సుందరయ్య నగరంలో ఆ సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ ప్రపంచ కార్మికులు 18 గంటల నుండి సాధించుకున్న 8 గంటల పనిని కార్మికుల రక్తాలు ధారపోసి సాధించారు, కానీ ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులు 44 ఉన్నగా నాలుగు లేబర్ కోడ్ల గా మార్చి కార్మికుల్ని యజమానానికి ప్రభుత్వానికి బానిసత్వం గా పనిచేసే విధంగా చేస్తున్నారని అన్నారు, అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కూడా లేకుండా చేయాలనే కుట్రలు కుతంత్రాలు పన్నుతున్న కేంద్ర ప్రభుత్వం కార్మికులందరూ ఏకమై ఈనెల 20న జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శిరీఅబిదా, ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని సరోజన, కాగితం రమణ పరమేష్, నిలోఫర్, ఆర్ లక్ష్మి, శ్రీదేవి, రామారావు, బత్తుల మహేష్, చందర్రావు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ఫాల్స్ స్కూల్,కళాశాల విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో సెయింట్ ఫాల్స్ స్కూల్, కళాశాల విద్యార్థులను శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సత్కరించారు. పదవ తరగతి ఫలితాలలో ఆ పాఠశాల స్కూల్ ఫస్ట్ ఎం.జస్వంత్ రెడ్డి 574/600, సెకండ్ స్వర్ణలత 559/600, థర్డ్ జే.రామ్ చరణ్ 554/600, ఫోర్త్ జీ.అశ్విక్ సాయి తేజ 575/600 మార్కులు సాధించారు. అలానే 500 మార్కులకు పైగా 57మంది, 450 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందించే వసతుల్లో చదువుకొని మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారికి విద్యను అభ్యర్థించిన సెయింట్ ఫాల్స్ స్కూల్ ఉపాధ్యాయులు ప్రిన్సిపల్. డా.అబ్రహం గారు, ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆంధ్రకేసరినగర్ గ్రామానికి చెందిన గుర్రం రాము (44) అనే వ్యక్తి పురుగుమందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు రాము మద్యానికి బానిసై వచ్చిన డబ్బులతో మద్యం సేవించి తరుచూ ఇంట్లో భార్యతో గొడవ పడే వాడని, ఈ క్రమంలో శుక్రవారం మద్యం సేవించి ఇంటి వద్ద భార్యను డబ్బులు కావాలని గొడవ పడగా .. భార్య అందుకు నిరాకరించడంతో ఆమెపై దాడి చేసి దుర్భాషలాడి డబ్బులు ఇవ్వకపోతే పురుగుమందు తాగుతానని బెదిరించి ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడు. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో రాము గురించి కుటుంబసభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతకసాగగా గోదావరి సమీపంలో రాము పురుగుమందు తాగి పడిపోయి ఉన్నాడని చుట్టుపక్కల వారీ సహాయంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తుండగా శుక్రవారం రాత్రి రాము మృతిచెందాడు. కేవలం తన భర్త మద్యానికి బానిసై తాగడానికి డబ్బులు ఇవ్వలేదనే కోపంతో పురుగుమందు తాగి చనిపోయాడని తన భర్త చావుపై ఎటువంటి అనుమానాలు లేవని మృతుడి భార్య గుర్రం లక్ష్మి దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామయ్య సేవలో ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ డీ.ఎస్.జగన్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్.జగన్ కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన వారిని దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా మరియు అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీతాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. ఈ



కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ అదనపు పౌర సంబంధాల అధికారి జి.వెంకటరమణ, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీబీ పేషెంట్ల కుటుంబసభ్యులు సీవైటీబీ పరీక్షను చేయించుకోవాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలంలో అదనపు జిల్లా క్షయ వ్యాధి నివారణ విభాగంలో టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి పేషెంట్ల యొక్క కుటుంబ సభ్యులకు, ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కు శనివారం సీవై టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పుల్లారెడ్డి ... జిల్లాలో ఉన్నటువంటి టీబీ పేషెంట్లు కుటుంబ సభ్యులు సీవై టీబీ పరీక్షను వినియోగించుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని రెడ్డి, మెడికల్ ఆఫీసర్ జిల్లా టిబి కేంద్రం భద్రాచలం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రెజ్లింగ్ వేసవి శిక్షణను సద్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులు ఎదగాలి

**- డి.వై.ఎస్.ఓ. పరంధామ రెడ్డి**



కొత్తగూడెం టౌన్, మే 3 - ప్రభాతవార్త: జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఇక్కడి 3 ఇంక్లైన్ లోని తెలంగాణ క్రీడ మైదానం నందు ఏర్పాటుచేసిన రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ఉదయం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడా అధికారి ఎం. పరంధామ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డిలు పాల్గొని శిక్షణ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో పరిసర ప్రాంతాలకు చెందిన50 మంది బాల,బాలికలు ఉత్సాహంతో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారి ఉద్దేశించి జిల్లా క్రీడా అధికారి ఎం. పరంధామ రెడ్డి మాట్లాడుతూ... బాల,బాలికలంతా వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని ఆరోగ్యం ,మానసిక ఉల్లాసం ,ఏకగ్రతతో పాటు , క్రమశిక్షణ తో క్రీడాకారులుగా ఎదిగే అవకాశం ఉంది క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కలెక్టర్ గారు కల్పిస్తున్నారు కాబట్టి అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీ జి.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరంలో అందరూ పాల్గొని మంచి క్రీడాకారులుగా ఎదిగి ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ని పొంది మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి. రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరం ఇంచార్జ్ పి.కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి సభ్యులు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ కే.మహిదర్ జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ, క్రీడా సంఘాల ప్రతినిధులు ఎం .రమేష్, జి.కృష్ణ, బి.బుచ్చయ్య, బాలకృష్ణ, పి.నాగేందర్ పలువురు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య

**- రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్**

**- డిసిహెచ్ఎస్, సూపరిండెంట్లు, వైద్య సిబ్బంది సమన్వయంతో మంచి ఫలితాలు**

**- పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు**







కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులైన భద్రాచలం, చర్ల, అశ్వారావుపేట, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ మరియు ఇల్లందులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు మరియు ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు మరియు రేడియాలజీ డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు మరియు 24 గంటలు అందుబాటులో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, గర్భిణీ స్త్రీలకు చేసే ఎఎన్సి మరియు టిఫ్ఫా స్కాన్లు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు మరియు కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. మచ్చుకకు మణుగూరు ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో కేవలం 8 డెలివరీలు కాగా, ఏప్రిల్ నెలలో 58 డెలివరీలు అవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో 300 ఉన్న ప్రసవాల సంఖ్య ఏప్రిల్ నెలలో 400 కు చేరింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు 30 నుండి 40 వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు మరియు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

## సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి...

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త: ప్రభుత్వం జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను విద్యార్థులందరూ సద్వినియోగపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు.స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమ్మర్ క్యాంపులకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రత్యేకంగా కేజీబీవీ విద్యార్థినిలు కొరకు సమ్మర్ క్యాంపు ఈ నెల 5 వ తారీఖు నుండి 20 వరకు కేజీబీవీ. భద్రాచలం నందు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపులో వందమంది బాలికలు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. ఈ క్యాంపులో మ్యూజిక్, పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, స్పోర్ట్స్, కంప్యూటర్ స్కిల్స్, ఫైన్ ఆర్ట్స్, స్పీడ్ మాథ్స్ వంటి అనేక అంశాల్లో విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వనున్నారని అన్నారు. ఇది రెసిడెన్షియల్ విధానంలో జరుగుతుందని, విద్యార్థులకు భోజన వసతి, స్నాక్స్ కూడా అందజేస్తారని అన్నారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు పోస్టర్‌ను గౌరవ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), వేణుగోపాల్ గారు, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ జె.అన్నామణి, ప్లానింగ్ కోఆర్డినేటర్,ఎన్. సతీష్ కుమార్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి, ఎస్.కె. సైదులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మూడు పాఠశాలల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 3 - ప్రభాతవార్త:




వర్షపు నీటి సంరక్షణ నిమిత్తం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత తవ్వించాలనే ఆదేశాలతో కొత్తగూడెం మండలంలో ఇంకుడు గుంతల నిర్మాణం మొదలై నేడు 3 పాఠశాలల్లో నిర్మించబడినట్లు ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ తెలిపారు. కాగా, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెహ్రూ బస్తీ పాఠశాలలో హెచ్ఎం శివప్రసాద్ స్వయంగా, స్వచ్ఛందంగా ఇంకుడు గుంత నిర్మాణాన్ని పూర్తి చేసినందున ఆయనను అభినందిస్తూ శివప్రసాద్‌కు ఎంఈఓ నూతన వస్త్రాలను బహుకరించారు. పాఠశాల పట్ల తనకు ఉన్న అంకితభావానికి యంఇఒ హర్షం వ్యక్తం చేశారు.

## కమ్యూనిస్టు యోధుడు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్ మృతి

**- సంతాపం తెలిపిన పువ్వాడ, ఎమ్మెల్యే కూనంనేని**

**- నేడు కొత్తగూడెం మెడికల్ కాలేజీకి మృతదేహం అప్పగింత**


ఫైల్ ఫోటో

కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ యోధులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు (93) అనారోగ్యంతో శనివారం విశాఖపట్నంలో మృతి చెందారు. గురుప్రసాద రావు మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం తాలూకాకు అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి ప్రజలకు, కార్మికవర్గానికి, రైతాంగానికి గురుప్రసాద్ సేవలందించారని, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతంలో పార్టీ విస్తారణకు కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అన్యాయానికి గురవుతున్న పేదవర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆదివారం గురుప్రసాద్ మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు పరిశోధన నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నట్లు కూనంనేని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో గురుప్రసాద్ పార్థివదేహాన్ని ఉంచనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు.

# ఏరియాలో ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

**రుద్రంపూర్, మే 3 – ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఐఎన్టియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, నాయకులతో కలిసి జెండా ఆవిష్కరించారు. శనివారం రోజున ఐఎన్‌టియుసి 79వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియాలో ఉన్న సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ డిపార్ట్మెంట్లు, కొత్తగూడెంలోని మైన్స్, ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో ఫిట్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఎన్టియుసి ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... 78 వసంతాలు పూర్తిచేసుకుని 79వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే కార్మికులకు కారుణ్యం ఉద్యోగాలు పొందేందుకు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచిన ఘనత ఐఎన్టీయుసీ దేనని,డిఎల్ అర్ ఉద్యోగులకు బోనస్ ఐదువేలు ఇప్పిచ్చి న ఘనత ఐఎన్టియుసి అని అందరికీ తెలుసు, తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో సింగరేణి సిఎన్ఎండి, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, నాయకుల కలిసి ఒడిస్సా ప్రభుత్వంతో చర్చించి ఒప్పించి సింగరేణి సంస్థ ద్వారా నైని బ్లాక్ ఓపెన్ చేయించి బొగ్గు ఉత్పత్తి చేయడం జరుగుతుంది, ఇది కేవలం కాంగ్రెస్ ప్రజా పాలన వల్ల సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్స్ భూటిక రాజేశ్వరరావు, కాలం నాగభూషణం, జీదుల రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్ ఎం అశోక్, విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, సైమన్, పోశం శ్రీనివాస్, ట్రెజరర్ భీముడు, ఫిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, గోపు కుమార స్వామి, ఎం.డి. సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, సిహెచ్ సాగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సంఘవిర ఐమన్స్, వెంకటస్వామి, జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్, వై శంకర్, అసిస్టెంట్ సెక్రటరీ భరత్,జయరాజ్, డేవిడ్ రాజ్, చందులాల్, దుర్గా సింగ్, రామారావు, నాయకులు కే.జీ శ్రీనివాస్, వసంత్, కుమార్ స్వామి, వల్లాల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటి ప్రకటన బాధాకరం

**కొత్తగూడెం టౌన్, మే 3 – ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వం గందరగోవల ప్రకటనలు చేస్తుండడం బాధాకరమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు ఎల్1, ఎల్2, ఎల్3 అంటూ మూడు విభాగాలు చేయడం ఆ విభాగాల లో విడుదలవారీగా ఇస్తామని గతంలో ప్రకటించారు కానీ మరల ఎంపికలు జరిగేటప్పుడు ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ లో ఎక్కడ ఉన్న ఇండ్లు మంజూరు చేయాలి అంటూ ప్రకటించడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. అంతేకాకుండా గతంలో ప్రభుత్వం ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తుంది మీరు ఎంత పెద్ద ఇల్లు అయినా అదనంగా డబ్బులు వేసుకొని నిర్మించుకోవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి అనేకసార్లు ప్రకటించి ప్రస్తుతం 600 గజాలు ఉండాలి 700 గజాలు ఉండాలి అంతలోనే నిర్మించాలంటూ లబ్ధిదారులను ప్రజలను గందరగోళం పరుస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం రోజుకో ప్రకటన చేస్తుండడంతో అధికారులు సైతం ఏం చేయలేని పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతున్నారని రేపు అవినీతి అక్రమాలు జరిగితే అధికారులే బాధ్యత వహిస్తారని ఇటు లబ్ధిదారులు అటు ప్రభుత్వం ప్రకటిస్తుండడం ప్రభుత్వం త్యాపకు ఒక మాట మాట్లాడుతుండడంతో మధ్యలో అధికారులు బలయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

# నూతన బాధ్యతలు చేపట్టిన జనరల్ మేనేజర్లకు సన్మానం



**కొత్తగూడెం, మే 3 – ప్రభాతవార్త:**

సింగరేణిలో నూతనంగా నియమితులైన జనరల్ మేనేజర్ ఐఈడీ బొజ్జా రవి, జనరల్ మేనేజర్ (వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ ) జీవి కిరణ్ కుమార్‌లను బీఎంఎస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ బీవోటీ సభ్యులు పి మాధవ నాయక్, ఎస్‌సీఎంకేఎస్ బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలు వారి చాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిసారు.సింగరేణి కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతూ, సంస్థ పురోగతికి తోడ్పడాలని మాధవ నాయక్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బి. రాంసింగ్, జీవి కృష్ణా రెడ్డి, బాలకృష్ణ, బి. సుందర్ రావు, రంజిత్ కుమార్, రాజేందర్, నరేష్, ఎం. మోహన్ రావు, ఐ. నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20 దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి: సిఐటియు

**కొత్తగూడెం, మే 3 – ప్రభాతవార్త:**

మే 20 అఖిల భారత సమ్మెలో సింగరేణి కార్మికులు కూడా ఉంటారని జీ.ఎం. వెల్ఫేర్ కిరణ్ కుమార్, ఐ.ఆర్. జీ.ఎం. వరప్రసాద్, సత్యనారాయణలకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు, విజయగిరి శ్రీనివాస్ కార్మికుల డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక తీసుకొస్తున్న 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా కుదించడానికి వ్యతిరేకంగా జరుగబోయే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొన్నాలని పిలుపు నిచ్చారు. కార్మిక వర్గం మళ్ళీ బానిసత్వం లోకి పోయే ప్రమాదం ఉందని తెలిపారు. కార్మికుల హక్కులు హరించే చట్టాల మార్పును ప్రతిఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షులు గాజుల రాజారావు, వై.వి.రావు, సూరం అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ టీంలకు రివ్యూ మీటింగ్

**కొత్తగూడెం, మే 3 – ప్రభాతవార్త:**



డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ అధ్యక్షతన ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ టీంలకు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే కో ఆర్డినేటర్ డాక్టర్ తేజశ్రీతో కలిసి పలు అంశాలపై చర్చించారు. జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు 4డీ స్క్రీనింగ్ చేసి అవసరం ఉన్న వారిక ఇచికిత్స అందించాలని, కంటి పరీక్షలు తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ టీం తొమ్మిది గంటలకు ఫీల్డ్ డ్యూటీలో తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. లక్ష్యం నూరు శాతం పూర్తి చేయని వారిపైన శాఖా పరమైన చర్యలు తీసుకోబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో ఫ్రైజ్ మొహియుద్దీన్, సీహెచ్‌వో నాగభూషణం, డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు, ఫార్మాసిస్టులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# జిల్లా జ్యుడిషల్ ఆఫీసర్స్ ను కలసిన జైలరు ఉపేందర్

**కొత్తగూడెం లీగల్, మే 3 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ ల ను భద్రాచలం స్పెషల్ సబ్ జైల్ జైలర్ ఉపేందర్ శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేశారు. స్పెషల్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, రెండవ అదనపు కోర్టు సూపరింటెండెంట్ దీకొండ రవి పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవం



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 3 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం శేషగిరి భవన్లో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా పాల్గొని పథకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 1959 మే 3 వ తారీఖున న్యూఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించిందని ఈ 66 సంవత్సరాల్లో అనేక పోరాటాలు నిర్వహించారని 18 సంవత్సరాలు వయసు కలిగి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన ఘనత యువజన సంఘానికి ఉందని విద్యా వైద్యం ఉపాధి కోసం అనేక పోరాటాలు చేసి నా ఘనత ఏఐవైఎఫ్ కి ఉందని ఆయన అన్నారు దేశంలో యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలపై గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు యువత పోరాటాలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దాంట్లో ప్రధాన పాత్ర పోషించాలని అదేవిధంగా తీవినిబితి పార్లమెంట్లో భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ స్కీంను చట్టంగా అమలు చేయాలని యువత ఉద్యమ బాటలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో ఒకవైపు నరేంద్ర మోడీ పాలన మత ఉద్దేశాలను రెచ్చగొడుతూ మతాల మధ్య కులాల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని నరేంద్ర మోడీని గద్ద దింపే దాంట్లో యువత ప్రధాన పాత్ర పోషించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు బాజోజు రవికుమార్ ఈ వైఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ ఖయ్యూం, ఏఐవైఎఫ్ నాయకులు ఎస్కే రసూల్,పారిపర్తి రాజు, ప్రసాద్, గణేష్, హరినాథ్, ఇమ్రాన్ ,సమీర్ హరి, తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**-మండలంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు**

ముదిగొండ ప్రభాతవార్త :





శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

మధిర మే 3 ప్రభాతవార్త :

మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను శనివారం నిర్వహించారు. సిరిపురం గ్రామం నుండి వంగవీడు మీదుగా కృష్టపురం వరకు నిర్వహించిన యా త్ర సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ లు మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీజి ని ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అంకితం ఇచ్చిన మేధావి ..డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాలు భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సంస్కృతిని పెంచి పోషిస్తున్నారు అన్నారు. సమాజాన్ని కులమతాలుగా వర్గీకరిస్తూ విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న తరుణంలో ఇటువంటి వినాశనకరమైన విధానాలు విధ్వంసకరమైనటువంటి పాలన ఈ దేశానికి అవసరం లేదన్నారు. హిందూ ముస్లింల మధ్య హిందూ క్రిస్టియన్ల మధ్య మత ఘర్షణలో ఆందోళనలు రేగే విధంగా కాషాయ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నదని అటువంటి విధానాలు ఈ సమాజానికి పెను ప్రమాదమని , దేశాన్ని సమైక్యంగా ఉంచే లౌకికత్వం ఫెడరల్ విధానాన్ని పాటించే కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారత దేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన అవకాశాలు ఇవ్వగలుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ..రాహుల్ గాంధీ..ని ప్రధానమంత్రిగా చేసుకుని సమాజానికి ఎటువంటి పరిపాలన అవసరమో ఆ విధంగా అందిస్తామని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాలకే




కాకుండా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ ఉద్యోగ నియామకాలు చేపట్టి కులమత తారతమ్యాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థిక అభివృద్ధి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తూ న్నారని అటువంటి ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి అద్దంకి రవికుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణరెడ్డి నిడమానూరు వంశీకృష్ణ చిరువేరు బుచ్చిరామయ్య బిట్ర ఉద్దండయ్య పులిబండ్ల చిట్టిబాబు ఓబుల శ్రీనివాసరెడ్డి పోచేపల్లి శంకర్రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల చెంచ య్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నేడు మధిర పట్టణంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం

**-రూ.130 కోట్లతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించనున్న "భట్టి"**

మధిర మే 3 ప్రభాతవార్త :



మధిర నియోజకవర్గం కేంద్రంలో సుదీర్ఘకాలంగా ప్రజల ఆకాంక్షగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. రూ 130 కోట్ల అంచనా తో చేపడుతున్న ఈ పనులకు ఇటీవల ఆయన భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. కాగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగింది. మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు సంబంధించి ఇప్పటికే సుమారు రూ.200 కోట్ల నిధులను మంజూరు చేసిన క్రమంలో, మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను సిద్ధం చేయడం జరిగినట్లు సమాచారం. వీటిలో అంబేద్కర్ సెంటర్ మీదుగా మధిర మృత్యుంజయ స్వామి ఆలయం నుండి వైరా నది మీదుగా మడుపల్లి వరకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టేందుకు యోచిస్తున్నట్లు తెలిసింది. అలాగే వైరా నది వరదల సందర్భంగా ముంపుకు గురయ్యే ప్రాంతాలను రక్షించే చర్యలో భాగంగా వైరా నది పరివాహక ప్రాంతంలో సుమారు రెండు కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఇప్పటికే ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదనలను సిద్ధం చేయడం వాటికి ఆమోదం లభించడం గమనార్హం. వీటితోపాటు మధిర పట్టణంలోని పర్యాటక ప్రదేశంగా ఉన్న అంబర్పేట చెరువు ను పూర్తిస్థాయిలో మెరుగైన రీతిలో పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనల నివేదికలు పూర్తయ్యాయి. మధిర పట్టణాన్ని మోడల్ టౌన్గా తీర్చిదిద్దాలన్న డిప్యూటీ సీఎం ఆకాంక్ష లో భాగంగా ఆయన ఆదివారం అధికార యంత్రంతో అభివృద్ధి అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిసింది. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన పట్టణంలో వివిధ వార్డుల్లో పర్యటించనున్నట్లు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా తెలిపారు. ఈ మేరకు ప్రతి వార్డులో వార్డుల ఇన్చార్జిల ఆధ్వర్యంలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు.




# చారిత్రాత్మక చైతన్య దినం మేడే

**- కార్మిక చట్టాలను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల**

బోనకల్, ప్రభాతవార్త :



చారిత్రాత్మక చైతన్య దినమే మేడే అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల లో 139వ మే డే కార్మిక దినోత్సవాన్ని సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు లతో కలిసి జమ్ముల జితేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. 19వ శతాబ్దంలో పరిశ్రమల్లో పని చేసేందుకు అసంఖ్యాకంగా కార్మికుల అవసరం ఏర్పడిందని, పెట్టుబడి దారులు శ్రామికులతో బానిసల్లాగా పని చేయించి అధికా లాభాలు పొందుతుండేవారని అన్నారు. కనీస వసతులైన తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించకుండా, కనీసం రోజుకు 16 నుంచి 20 గంటలు పని చేయించేవారని తెలిపారు.పని స్థలా ల్లో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావని, దాంతో కొం దరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారని అన్నారు. ఈ పరిస్థితికి భిన్నంగా, శ్రమదోపిడీ నుంచి బయటపడేందుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే మే డే అని అన్నారు. చికాగో నగరాన ఎనిమిది గంటల పని విధానం కోసం ఎర్ర జెండా కొట్లాడిందని, దీనిని కార్మికులు ప్రజలు మరచిపోకూడదని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తే ప్రభుత్వాలు కూలిపోక తప్పదని హెచ్చరించారు. బానిసలను విముక్తి చేయడమే ఎర్ర జెండా కర్తవ్యం అని అన్నారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవమ్మ జరుపుకోవడం జరిగిందని అన్నారు. బోళ్ళ లక్ష్మయ్య, పిల్లలమరి లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లివెంకయ్య, అప్పయ్య , బొడ్డుపల్లి నాగయ్య, జక్కా నాగభూషణం అమరుల స్ఫూర్తితో యువత ఆదర్శంగా తీసుకొని కమ్యూనిస్టు పార్టీలో రాణించాలని కోరారు. పార్టీలో ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, డిసిసి జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వేంకటేశ్వర్లు, సిపిఎంనాయకులు షేక్ నజీరు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ హస్సన్, కాంగ్రెస్ నాయకులు బోయినపల్లి మురళి, వామపక్ష నాయకులు బూర్గుల అప్పచారి, బోళ్ళ ప్రసాద్ రావు, బొడ్డుపల్లి మల్లికార్జున్, కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, బోయినపల్లి బసవయ్య, చింతాల ఏడుకొండలు, దొప్ప వీరభద్రం, దూబ శ్రీను, బంధం అంబరీష్ యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ చంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

మధిర మే 3 ప్రభాతవార్త :

ఈనెల 13న నిర్వహించనున్న పాలీసెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సాంబయ్య తెలిపారు. పాలీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన బాల బాలికలు ఈ శిక్షణ తరగతులకు అర్హులన్నారు.ఈ తరగతులను ఉ.10 గం. నుంచి మధ్యాహ్నం 1 గం.ల వరకు క పాలిటెక్నిక్ కళాశాల(ఖాజీపురం)లో ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 13న జరిగే పాలీసెట్ పరీక్ష జరగనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలకు ఫోన్ నెం. 9010222181 కి సంప్రదించాలని కోరారు.

# భక్తజనసందోహంతో పులకరించిన భద్రగిరి

**-నేత్రపర్వంగా సీతారాముల నిత్యకళ్యాణం**
**-శోభాయమానంగా శ్రీరామ దీక్షాపరుల శోభాయాత్ర**
**-నయనానందకరంగా రథసేవ మహోత్సవం**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు శనివారం భక్తులు పోటెత్తారు. వేసవి సెలవుల దృష్ట్యా సీతారామలక్ష్మణులను దర్శించి తరించేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. వీరి రాకతో





భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ,



విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేక తంతును నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు



భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామ స్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం, మజ్జిగ సౌకర్యాన్ని కల్పించారు.

**-శోభాయమానంగా శ్రీరామ దీక్షాపరుల శోభాయాత్ర**

ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణం, పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని అనేకమంది రామభక్తులు శ్రీరామదీక్షను చేపట్టారు. 27 రోజుల దీక్షను పాటించి శనివారం దీక్షను విరమించారు. కాగా వివిధ



ప్రాంతాలకు చెందిన దీక్షాపరులు శుక్రవారం సాయంత్రానికి గౌతీమ నదీ తీరానికి చేరుకుని అక్కడే నిద్రించి ఉదయం గోదానది పుణ్యస్నానమాచరించి దీక్ష భజన చేపట్టారు. అనంతరం ఇరుముడులను శిరస్సుపై ధరించి దేవస్థానం ఆవరణంలోని బేడా మండపానికి చేరుకున్నారు. దీక్షాపరులందరిచే అర్చకస్వాములు దీక్ష విరమణ పూజలు చేయించారు. కాగా ఈ క్రతువులో భాగంగా ప్రతి సారి భద్రగిరి చుట్టూ మూడు ప్రదక్షణలు చేయాల్సి ఉండగా ... ఈ సారి భద్రాచలం పట్టణ పురవీధుల్లో శ్రీరామ దీక్షపరులు శిరస్సుపై ఇరుముడిని పెట్టి మండుటెండను సైతం లెక్కచేయకుండా శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరాం జైజై



శ్రీరాం, రామలక్ష్మణ జానకి... జైబోలో హనుమాన్‌కీ .. అంటూ జపిస్తూ శోభయాత్రను కొనసాగించారు. దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి శ్రావన్‌కుమార్ సైతం దీక్షను పూనుకుని రామయ్య పాదాలను శిరస్సుపై ధరించి శోభాయాత్రలో పాల్గొన్నారు. కాగా ఈ యాత్ర దేవస్థానం నుంచి సబ్‌కలెక్టర్ ఆఫీస్, ఇందిరాగాంధీ విగ్రహం, అంబేద్కర్ సెంటర్, తాతగుడి సెంటర్‌ల మీదుగా సాగి



దేవస్థానం వద్దకు సాగింది. అనంతరం ఇరుముడిలను దేవస్థానం ఆవరణంలోని భద్రుని కోవెలలో అప్పగించారు. సాయంత్రం దేవస్థానం పురవీధులలో దీక్షను విరమింపజేసిన వారితో శ్రీస్వామి వారి రథ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పాల్గొని తరించారు. రథ సేవ సమయంలో పలువురు దీక్షవిరమణదారులు వేసిన దేవదేవతల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

# పట్టీ పోగొట్టుకున్న భక్తురాలికి అప్పగించిన ఎస్పీఎఫ్ సిబ్బంది

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి సేవకు వచ్చింది. సేవ అనంతరం తిరిగి తన స్వగ్రామానికి వెళ్ళేందుకు ఆర్టీసీ బస్సుకు వెళ్లగా తన కాలికి ఉన్న పట్టీ పోయిందని గమనించి మరలా భద్రాద్రి దేవస్థానానికి వచ్చి వెతక సాగింది. గమనించిన ఎస్పీఎఫ్ సిబ్బంది పట్టీని వెతికి



భక్తురాలికి అందజేశారు. పట్టీను దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గుంజా శ్రీను చేతులమీదుగా అందించారు.

# లాభాలు పంట మునకు తోట...

**-మునగ ఆకుతో కారప్పొడి తయారీ**
**-మహిళ రైతును అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

బూర్గంపహాడ్ ,మే 4,ప్రభాతవార్త:



మునగ సాగుతో రైతులకు లాభాలు చేకూరుతాయని మునగ పంట లాభాల పండగ తెచ్చిపెడతాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. మండల పర్యటనలో భాగంగా శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం తూము సుబ్బమ్మ అనే మహిళ రైతు తన ఇంటి ముందు ఎకరం పొలంలో మునగ సాగును చేపట్టారు. మునకు తోటను పరిశీలించిన కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ మునగ సాగువలన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పిల్లలను చదివించుకోవడానికి పెట్టుబడి సహాయంగా తోట నుంచి వచ్చే ఆదాయం ఉపయోగపడుతుందని అన్నారు. గాలి వానకు చెట్లు పడిపోకుండా పొలం చుట్టూ ఎదురు మొక్కలను నాటితే గాలులను ఆపి మునకు తోటపై ప్రభావం చూపమని సూచించారు. మనకు ఆకులను గొంగళి పురుగు తినకుండా రసాయనాలు వాడకుండా యాప నూనె నుండి ఆయుర్వేదిక్ మందును స్ప్రే చేస్తే గొంగళి పురుగు దరికి చేరదని తెలిపారు. తోట చివర్లో ఇంకుడు గుంతలాంటిది ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మునగ కాయలు కాకుండా ఆకులను కూడా కోసి ఎండబెట్టి పొడిలా చేసి కారంపొడి లాంటిది తయారుచేసి అమ్మితే ఆరోగ్యంతో పాటు లాభాలు కూడా ఉంటాయన్నారు ఎండబెట్టే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎకరం పొలం కూడా రైతు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా నాటడం జరిగిందని ప్రతి ఒక్కరు ఇలాంటి చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. మార్కెట్లో మునక్కాయలకు మంచి ధర పలుకుతుందని మునగ తోట కోసం రైతులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. మండలంలో మునగ సాగు చేసే రైతులు సంఖ్య మరింత మంది పెరగాలని అందుకు అధికారులు రైతులను ప్రోత్సహించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళ రైతు తూముసుబ్బమును జిల్లా కలెక్టర్ అభినందించారు. మండలంలో సుమారు 14 ఎకరాలు మునగ తోటను పదిమంది రైతులు వెయ్యటం పట్ల ప్రోత్సహించిన సంబంధిత అధికారులు మండల అభివృద్ధి అధికారి జమలా రెడ్డి ని, ఏపీవో విజయలక్ష్యమని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందిని ఆయన అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మరికొంతమంది రైతులను ప్రోత్సహించి మనకు సాగు చేపట్టేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి విద్య చందన్, తాసిల్దార్ ముజాహిద్, ఇన్చార్జి ఎంపీఓ బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరం

**-లాంఛనంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా శనివారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.యుగంధర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్ సెక్రటరీ మహేందర్,జిల్లా కోచ్ నాగేంద్ర, భద్రాచలం కోచ్ గిరి ప్రసాద్‌ల చేతుల మీదుగా భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ అధ్యక్షులు డాక్టర్.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ... విద్యతో పాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరమని ఈ యొక్క క్యాంపును ప్రతి క్రీడాకారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రీడలలో రాణించి ఎంతోమంది రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పేరు తెచ్చుకున్నారని, ఇదే తరహాలో చివరలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడలను కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కే.మహేందర్ మాట్లాడుతూ ... ప్రతి ఒక్కరూ ఈరోజు నుండి భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ఏర్పాటుచేసినటువంటి ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తదానంతరం సీనియర్ అథ్లెటిక్ అయినటువంటి ఎస్కే అమ్రిన్,బి.పృద్వీక,పవన్, సంజయ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ జే.గిరి ప్రసాద్, బిపిఎల్ స్కూల్ పిఈటి దుర్గారావు, పిఈటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించండి

**-హైకోర్టు ఉత్తర్వులు జారీ హైకోర్టు తీర్పును గౌరవించండి**

**-విలేకరుల సమావేశంలో అల్లిక వెంకటేశ్వరరావు**



**ఖమ్మం, మే 3, ప్రభాత వార్త :** ఖమ్మం మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని అప్పటివరకు పనులు చేపట్టరాదని స్టే విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని మున్నేరు భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండు దపాలుగా ఖమ్మం మున్నేరుకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చిందని, ప్రకాష్ నగర్ బ్రిడ్జి వద్ద పది అడుగుల మేర చెక్ డ్యాం కట్టడం వల్ల వరద నీరు బ్యాక్ కు ప్రవహించి అనేక నివాస గృహాల్లో కి నీరు వచ్చి చేరిందని తెలిపారు. చెక్ డ్యాం వల్ల ప్రకాష్ నగర్ కూడా కూలిపోయే ప్రమాదం ఉందని గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా కూడా ఫలితం లేకుండా పోయిందని, డ్యామ్ ఎత్తు తగ్గిస్తే పరివాహక ప్రాంతాలకు వరద నీరు రాదని అదేవిధంగా బ్రిడ్జి కూడా సేఫ్ గా ఉంటుందని పేర్కొన్నారు. వరద ప్రవాహం నుంచి తప్పించేందుకు ప్రభుత్వం కాంక్రీట్ వాల్ ను ప్రస్తుతం నిర్మిస్తుందని, దీనివల్ల అనేకమంది భూ నిర్వాసితుల ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోతున్నాయని, బాధ్యతలకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఇల్లు కలిగి ఉన్న వారికి రెండు ఫ్లాట్లు ఇస్తామని, ఖాళీ స్థలం ఉన్నవారికి ప్లాటు ఇస్తామని అవి కూడా ఖమ్మం నగరానికి దాదాపు 6 కిలోమీటర్ల దూరంలో ఇస్తామని అధికారులు చెప్పడం సరైనది కాదన్నారు. రవాణా సౌకర్యం లేని, సుదూర ప్రాంతంలో ఖాళీ స్థలం ఇస్తామని చెప్పడం బాధితులను తీవ్ర అన్యాయానికి గురి చేయటమే అవుతుందని, ఇల్లు కోల్పోయిన వారికి రెండు ఫ్లాట్లు ఇస్తే బాధ్యతలు ఎలా ఇండ్లు కట్టుకుంటారని, కష్టం కింద కూతురికి ఇచ్చిన ఫ్లాట్లు కోల్పోతే జనసంచారం లేని సుదూర ప్రాంతాల్లో విలువ లేని స్థలాన్ని ప్లాటుగా ఇస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. కాయ కష్టం చేసుకుని ఇల్లు నిర్మించుకుంటే వాటి విలువ ఎక్కువగా ఉంటుందని కానీ భూమికి విలువలేని ప్రాంతంలో ప్రభుత్వ స్థలాన్ని ఇస్తామని చెప్పటం వల్ల కొత్తగా మళ్లీ ఇల్లు నిర్మించుకోవాలంటే సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. 90 కోట్లు ప్రభుత్వం పరిహారం కింద డబ్బు విడుదల చేసింది అని ఆ డబ్బుతో అభివృద్ధి పనులు చేస్తామని అధికారులు ప్రకటించడం బాధ్యతలకు కేవలం డబ్బు ఇవ్వకుండా ఖాళీ స్థలాలు మాత్రమే ఇస్తామని అవి కూడా ఒకరికి ఒకరకంగానూ మరో ప్రాంతంలో మరో రకంగానూ అధికారులు వ్యవహరించడం మంచిది కాదన్నారు. మున్నేరు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని అందుకు హైకోర్టు వారు భూనిర్వాశిలకు అండగా తీర్పు వచ్చిందని, కాంట్రాక్టర్లు తక్షణమే పనులు నిలిపివేయాలని, బాధితులకు పరిహారం చెల్లించిన అనంతమే కాంక్రీట్ పనులు చేయాలని హైకోర్టు స్టే విధించింది అని అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేవరకు ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిహారం చెల్లించే వరకు పనులు నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రమణ, జ్యోతి, పేరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు వెల్డింగ్ పర్నిచర్ తయారీపై ప్రత్యేక శిక్షణ ప్రారంభం



**కొత్తగూడెం, మే 3 – ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం గతంలో ఐ.టి.ఐ. వెల్డింగ్ ట్రేడ్‌లో శిక్షణ పొంది, ప్రస్తుతం వెల్డింగ్‌ను జీవనోపాధిగా ఎంచుకున్న జిల్లాల్లోని వివిధ మండలాల 20 మంది గిరిజన యువతకు, రుద్రంపూర్‌లోని ఐ.టి.ఐ. కాలేజీలో ఒక నెలపాటు బెడ్స్, టేబుల్స్, ఆఫీస్ చైర్స్ తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ (ఎస్ఎస్ఏ) స్కీం ద్వారా అమలు చేయబడుతోంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు హాస్టళ్లకు అవసరమైన పర్నిచర్‌ను ఇప్పటివరకు ఇతర జిల్లాల నుంచి తెప్పించేవారు. ఇకపై ఈ అవసరాలను స్థానికంగా శిక్షణ పొందిన యువత ద్వారానే తీర్చే విధంగా చర్యలు తీసుకుంటాం," అన్నారు. అలాగే, ఇతర మండలాల్లో వెల్డింగ్ శిక్షణ పొందిన గిరిజన యువకులకు కూడా అవకాశాలు కల్పిస్తామని, శిక్షణ అనంతరం వారికి టూల్‌కిట్లు మరియు అవసరమైన యంత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) విద్యా చందన, ఐ.టి.ఐ. కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్, స్టాఫ్ సభ్యులు మరియు ఏపియం (ఫాం) ఎల్. వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతి

**ఖమ్మం కార్పొరేషన్ మే 3 ప్రభాత వార్త :**



జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ను శనివారం కలిసి గంగపుత్రులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగింది. ముఖ్యంగా జిల్లా నలమూలల నుంచి సమస్యలపై జిల్లా కేంద్రానికి వచ్చినప్పుడు వసతి లేక , సమావేశాలు నిర్వహించకొనుటకు కార్యాలయం లేక ఇబ్బంది పడుతున్నారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఖమ్మం జిల్లా కేంద్రంలో విద్యను అభ్యసించే విద్యార్థులకు హాస్టల్ లేక ఇబ్బంది పడుతున్నారు. కావున జిల్లా కేంద్రంలో కాలి స్థలం, బిల్డింగ్ కట్టుకోవడానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కలెక్టర్ గారిని కోరడం జరిగింది. అదేవిధంగా మత్స్యకారులకు ఆసరా పెంచిన వర్తింపజేయాలని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడినటువంటి గంగపుత్రులను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరడం జరిగింది. పై సమస్యలపై కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేశబోయిన మంగారావు కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్, నగర అధ్యక్షుడు చేతి కృష్ణ, జిల్లా యూత్ అధ్యక్షుడు చంద్రగిరి వేణు, నగర కోశాధికారి కందరబోయిన మురళి, నాయకులు కుడుముల వెంకట సత్యనారాయణ, కీర్తి సత్యనారాయణ, నరుగుల బలరాంశంకర్ పెద్దపల్లి దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు

**-ట్రాఫిక్ ఏసీపి బాణాల శ్రీనివాసులు**

**క్రైమ్ ఖమ్మం మే 3 ప్రభాతవార్త :** ప్రజల్ని చైతన్య పరుస్తున్నారు, మార్పు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు, తల్లిదండ్రులకు పలుమార్లు అవగాహన కల్పించారు, అంతవరకు చెప్పింది వినడం బాగానే ఉంది, ఆ కాసేపు సరే అనడం తల ఊపడంచేస్తున్నారు, తీరా ఇంటికెళ్లేసరికి ఇంటిముందుఉన్న ద్విచక్ర వాహనం కనిపించదు, ఎవరైనా దొంగలు ఎత్తుకెళ్లారంటే అదేమీ కాదు, ఇంకేముంది ఇల్లంతా వెతుకుతారు, ఇంట్లో పిల్లలు కనిపించరు, ఎంతైనా గారాబం కదా, ఇది నగరంలో తల్లిదండ్రుల కళ్ళుగప్పిమైనరుపిల్లలు చేస్తున్న వితండ వాదన, ఒకవైపు వద్దన్నా వినే పరిస్థితి లేదు, వాహనం నడపాల్సిందే కన్న పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య జరుగుతున్న సంవాదం , దీనికి చెక్కు పెట్టడానికి నగర ట్రాఫిక్ పోలీసులు పలుదపాలుగా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు, తాజాగా ఇంట్లో చెప్పకుండా మైనర్లు వాహనాలు తీసుకొని రోడ్డు మీదికి రావడం జరిగింది, ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో ఏడుగురు మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులు జరిమానాలకు గురయ్యారు, ఇటీవల కాలంలో నగరంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు, వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసుల నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరు పరుస్తున్న విషయం తెలిసిందే, ఈ ఏడుగురు మైనర్లు చేసిన నిర్వాకానికి వారి తల్లిదండ్రులను నాలుగవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్పెషల్ మొబైల్ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు, న్యాయమూర్తి బి నాగలక్ష్మి ఒక్కొక్కరికి రూ ..1000 చొప్పున చొప్పున జరిమాన విధిస్తూ తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపి బాణాల శ్రీనివాసులు తెలిపారు, వీరితోపాటు మద్యం తాగి వాహనం నడిపిన మరో వ్యక్తి కూడా 2500 జరిమానా విధించారు, ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ, మైనర్ల డ్రై వింగ్ డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని వివరించారు, రాబోవు రోజుల్లో మహిళలకు ఎవరో వాహనాలు ఇవ్వొద్దని నడపవద్దని పట్టుబడితే శిక్షలు తప్పు అని హెచ్చరించారు.




## అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-7,49వ డివిజన్లలో అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన**

**ఖమ్మం కార్పొరేషన్, మే 3,ప్రభాత వార్త :** నగర అభివృద్ధిలో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవ సాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.



శనివారం నగరంలోని 7,49 వ డివిజన్లలో మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు. నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు శెట్టి ట్టి రంగారావు పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.6 కోట్లకు ఐపీ దాఖలు

**ఖమ్మం లీగల్,ప్రభాతవార్త :** మహబూబాద్ పట్టణానికు చెందిన మషాట్టి నాగేశ్వరావు రూ. 6,37,21,858లకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడున. పిర్యాది దారురాడు వద్ద వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, అధిక మొత్తంలో అప్పులు చేసి, వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో, రుణదాతల నుంచి వత్తిడి తీవ్రం కావడంతో 30 మందిని ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది ఎం. జె. ప్రవీణ్ కుమార్ ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళా దారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

# ఆదివాసి గ్రామంలో వైద్య శిబిరం



పినపాక ప్రభాత వార్త మే 3 :

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇప్పల గుంపు గ్రామంలో వైద్యాధికారిని దుర్గ భవాని ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అసెంటోమ్యాటిక్ ఫీవర్ సర్వేలో భాగంగా గ్రామస్తులందరికీ రక్తపూతలు,ఆర్డిటి పరీక్షలు చేయడం జరిగిందని వైద్యురాలు దుర్గ భవాని తెలిపారు. ఏంటీవీస్ మాట్లాడుతూ గ్రామ నివాసపరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.వేడిగా ఉండే ఆహారమే తీసుకోవాలని, జ్వరం,ఇతర అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే ప్రాథమిక వైద్యశాలను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పని చేయించుకుంటున్నారు పైసలు ఇస్తలేరు

**- సోలార్ ప్లాంట్ ఎదుట కాంట్రాక్టు కార్మికుల ధర్నా**



రుద్రంపూర్, మే 3 – ప్రభాతవార్త:

ఎండ అనకా వాన అనక కష్టపడి పనిచేస్తున్నామని మా కష్టానికి ఇవ్వవలసిన జీతం ఇవ్వడం లేదని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న 10.5 మెగావాట్స్ సోలార్ పవర్ స్టేషన్ గేటు ముందు ఆందోళనకు దిగారు కాంట్రాక్ట్ కార్మికులు, సోలాపూర్ ప్లాంట్లో ప్యానల్ క్లీనింగ్, గడ్డి తొలగింపు ఇతర పనులను తమతో చేయించుకున్నారని మూడు నెలల నుండి చేసిన పనికి జీతం ఇవ్వడం లేదని ఆందోళన చేపట్టారు ప్రతిసారి కాలయాపన చేస్తూ రోజులు వెళ్ళ తీస్తున్నారని తమకు న్యాయం చేయకపోవడంతోనే ఆందోళన దిగాల్సి వచ్చిందని కార్మికులంటున్నారు నెలల తరబడి తమకు జీతాలు ఇవ్వకపోతే తమ కుటుంబాలని ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంట్రాక్టర్ స్పందించకపోతే జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటికే విషయాన్ని సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆయన ప్రయోజనం లేకుండా పోతుందని వాపోయారు, ఈ విషయమై సంబంధిత సోలార్ ఏ .ఈ శంకరును వివరణ కోరగా.... విషయం తన దృష్టికి వచ్చిందని ఉన్నతాధికాలా దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చేస్తామని చెప్పారు.

# విద్యార్థులకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, మే 03 ః



పదవ తరగతిలో మండలస్థాయి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన శ్రీ సత్యభాస్కర హైస్కూలు(మాంటిస్సోరి) విద్యార్థులు బండ్ల సత్యఅనిషీన్ (585), అంచుమల్ల సిరి(583)లను ఎంఈవో స్వర్ణజ్యోతి శనివారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి ఉద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, మే03 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ జెండాను ఆవిష్కరించారు. సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్టీయూసీ లక్ష్యమని అన్నారు. కార్మికుల హక్కుల సాధన సంస్థరక్షణే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, అబ్దుల్ రవూఫ్, గొప్ప సుధాకర్, పొదిల రామకృష్ణ, ఎండీ షాబుద్దీన్, అశోక్, జోషి, శ్రీను, జయరాజు, అజహర్‌ఖాన్, మల్లిఖార్జున్‌రావు, మల్లేష్‌యాదవ్, రామారావు, దశరథ్, సంతోష్, చరణ్, అఖిలాష్, అక్రం, రవి, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్, శంకరాచారి, అనిల్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలి

**- తెజస పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి**



పినపాక ప్రభాత వార్త మే 3 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు అందజేయాలని తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం సర్వే నిర్వహించి సర్వే ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా జరపాలని కోరారు. అర్హత కలిగినటువంటి పేదలకు మాత్రమే ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. ఎంతోమంది నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు ఆనాటి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయాన్ని అందించారని అన్నారు.




# ట్రాఫిక్‌పై అవగాహన సదస్సు



మణుగూరు, ప్రభాతవార్త, మే 03 ః

మణుగూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం ఛాంబర్ఆఫ్‌కామర్స్ కార్యాలయంలో మున్సిపల్‌కమిషనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ఆక్రమణల వలన ఏర్పడే ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించడానికి అందరితో కలిసి క్షేత్రపర్యటన చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మణుగూరు మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ మాట్లాడుతూ.. మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ ఆక్రమించి ఏర్పాటుచేసిన షెడ్లు, వాణిజ్యప్రకటనల బోర్డులు, షాపులు, నిలిపిన వాహనాల వలన ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పాడుతుందని, వాటిని తొలగించాలని లేనిపక్షంలో తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో మణుగూరు తహశీల్దార్ , ఛాంబర్ఆఫ్‌కామర్స్ సభ్యులు, కూరగాయ వ్యాపారులు, దుకాణాల యజమానులు, మణుగూరు లారీయూనియన్ అసోసియేషన్, ఆటో, టాటామ్యాజిక్ డ్రైవర్లు, చిరువ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి హెల్త్‌క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, మే03 :



ఈ నెల 5న మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్‌రావునగర్‌లో సింగరేణి సేవాసమితి, వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న హెల్త్‌క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ఉచితవైద్యశిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే విఠల్‌రావునగర్‌లో ఉచితవైద్యశిబిరం నిర్వహించనున్నట్లు, ఈ వైద్యశిబిరంలో ఏరియా ఆస్పత్రి వైద్యులు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

## రహదారిపై విరిగి పడిపోయిన చెట్లను తొలగించిన ఆదెర్ల లక్ష్మీనారాయణ

**- జాస్తిపల్లి, కామేపల్లి రహదారులు నిలిచిపోయిన రాకపోకలు**

**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలంలో బలమైన ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి జాస్తిపల్లి కామేపల్లి బీటీ రోడ్డు కు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు, చెట్లు విరిగి రహదారిపై పడిపోయాయి. దీంతో రెండు రోజులుగా ఆ రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో వాహనదారులు, రైతులు, గ్రామస్తులు, ప్రజలు తీవ్ర ఇ క్కట్లకు గురయ్యారు. రెండు రోజులు పాటు ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రజలు, ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి మద్దులపల్లి గ్రామానికి చెంది న ఆదేర్ల లక్ష్మీనారాయణ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రహదారిపై వీరికి పడి ఉ న్న చెట్లు, చెట్ల కొమ్మలను జెసిబితో తొలగించారు. దీంతో నిలిచిపోయిన రాకపోకలు పునరుద్ధరణ





అయ్యాయి. ఈ విషయంలో లక్ష్మీనారాయణ చూపిన కృషి, పట్టుదలను ప్రజలు, ప్రయాణికులు, రైతులు, వాహనదారులు ప్రశంసించడం జరిగింది. గతంలో ముచ్చర్ల మద్దులపల్లి ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో ప్రమాదభరితంగా ఉన్న గుంతలను కూడా స్వచ్ఛందం గా జెసిబి తో లక్ష్మీనారాయణ పూడ్చి ప్రమాదాలను నివారించడం జరిగింది.

## యుసిసిఆర్ఐఎంఎల్ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

**- అడవి మద్దులపల్లిలో ఘనంగా మే డే దీక్షా దినం**

**- ప్రతి సెంటర్‌లో పతాకావిష్కరణ**

**- రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలేబోయిన ముత్తయ్య**

**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు విప్లవకారుల స మైక్యతా కేంద్రం (మార్క్సిస్టు లెనినిస్టు)యు.సి.సి.ఆర్.ఐ(యంయల్) పార్టీ ఆధ్వర్యంలో 139వ మేడే దీక్షా దినాన్ని శనివారం ఘనంగా ని ర్వహించటం జరిగింది. మేడే వారోత్సవాల్లో



భాగంగా ఎస్టీ కాలనీ నుండి మొదలుకొని ఊరేగింపుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కార్యకర్తలు నినాదాలు చేస్తూ మేడే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికు లారా ఏకం కండి. పోరాడే వానిదే ఎర్రజెండా అనే తదితర నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పోలెబోయిన ముత్త య్య మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా శ్రమని నమ్ముకొని, పోరాడి, పని దినాలను తగ్గిం పు కొరకు తమ హక్కులు సాధించుకొన్న కర్షకులకు, కార్మికులకు 139వ మేడే విప్లవ శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో మేడే జెండాలు మద్దులపల్లి పలు సెంటర్ లో ఎగరవేయడం జరిగింది. ఈ మేడే నాయకులు, కార్యకర్త లు, గ్రామ ప్రజలు పాల్గొనగా, నవోదయ సాంస్క ృతిక సంస్థ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు.

## మిగులు భూమిని మింగేశారు

**పంచాయతీ పాలకవర్గాలు లేక మితిమీరుతున్న కబ్జాదారులు..**

**ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తుల వేడుకలు**

**ఐనవోలు, ప్రభాతవార్త**

గూడు లేని నిరుపేదలకు గత భుత్వాలు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయగా మి గులు భూములను కొందరు కబ్జాదా రులు మింగేశారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లా, ఐనవోలు మండలం, కక్కిరాలపల్లి గ్రామంలో గత ప్రభుత్వాలు ప్రభుత్వ భూములతో పాటు ప్రై వేట్ వ్యక్తుల నుండి భూమిని కొను గోలు చేసి తిరిగి ఇల్లు లేని పేదలకు పంపిణీ చేయగా మిగులు భూములు గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్నట్లు గ్రామ పూర్వీకులు చెబు తున్నారు. కాగా ఊర చెరువు క ట్టకింద సర్వే నెంబర్ 2,6 లో 4 ఎకరాల 06 గుంటల భూమిలో డబుల్ బెడ్రూం ఇండ్లకి, 1ఎకరం పల్లె ప్రకృతి వనానికి పోగా ఎని మిది గుంటల మిగులు భూమి ఉన్నట్లు సర్వే మ్యాప్ ఆధారంగా తెలుస్తుంది. ఎస్సీ కాలనీ 9వ వా ర్డులో మెయిన్ రోడ్డుకు అనుకొని దళితులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయగా మిగులు భూమి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం లేక పో వడంతో అడిగే వారు కరువై అదునుగా భావించిన కొందరి కబ్జాదారుల కన్ను అట్టి మిగులు భూము లపై పడి ఆక్రమించుకున్నారని గ్రామ ప్రజల ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ మిగులు భూమి పక్కన ఉన్న వారి మధ్య అట్టి భూమి కోసం తరచు గొడవల కా రణంగా ఓ మహిళను కొట్టడంతోఆస్పత్రి పాలైనట్లు ప్రజలు చర్చిం



చుకుంటున్నారు. గతంలో ప్రభుత్వ మిగులు భూములపై వార్త దినప త్రికలో ప్రచురితమైనప్పటికీ సంబం ధిత అధికారులు స్పందించకపోడంతో కబ్జాదారుల ఆగడాలకు అ డ్డు అదుపు లేకుండా పోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా కాపాడి గ్రామ పంచాయతీ ఆధీనంలోకి తీసుకొని ప్రజా ప్రయోజనాలకు కేటాయించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. దీనిపై వివరణ కోసం తాసిల్దార్ విక్రమ్ కుమార్ ను చర వాణి ద్వారా ప్రయత్నించగా అందు బాటులోకి రాలేదు. గ్రామ పంచాతీ కార్య దర్శి నిర్మల్ కుమార్ ను వి వరణ కోరగా ఇట్టి భూములపై తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ ను వివరణ కోరగా దళితవాడలో ప్రభుత్వ మిగులు భూమి కోసం పలుమార్లు పలువురి మధ్య గొడవలు జరగగా ఘటన స్థ లాన్ని సందర్శించి అట్టి భూమిని గ్రా మపంచాయతీ ఆధీనంలో కి తీ సు కుని సరిహద్దులు నిర్ణయించే వరకుఎవరు కూడా వినియోగించు కోవద్ద ని ఇట్టి విషయాన్ని పంచాయతీ సెక్రె టరీ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: సంగయ్య

**ఇల్లందు టౌన్, మే 3, ప్రభాతవార్త:**



కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు బొగ్గరపు సంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా మండలంలోని లచ్చగూడెం, కొమ్ముగూడెం గ్రామాలలో 139వ, మే డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ మరోవైపు కార్మికులకు కనీస వేతన చట్టాలను అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26,000లు ఇవ్వాలని ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. సంవత్సరం పొడువునా వంద రోజుల పని దినాలు కల్పించాలని, కార్మిక వర్గానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలన్నారు. గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి సకాలంలో కార్మికులకు జీతాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు కాపాడబడాలంటే నిరంతర పోరాటాలే మార్గమని, అందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన ఆదివాసీలను హత్య చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర బలగాలను తక్షణమే వెనక్కి రప్పించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల చంద్రం, ఈసం సోమన్న, కమటం మాధవరావు, రేపాకుల శ్రీను, అజ్మీరా రమణయ్య, సంతోష్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## దళిత యువకుడుపై దాడి హేయమైన చర్య...

**- దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..**

**- కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్లపాటి డిమాండ్**

**బోనకల్, ప్రభాతవార్త :**

చేర్యాల మండలం వెచ్చరేణి గ్రామంలో దళిత బిడ్డ పై భజరంగ దళం సభ్యులు బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు విచక్షణ రహితంగా దళిత యువకుడు పై దాడి చేయడం చరిత్రలో హేయమైన చర్యయని కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ తీవ్రంగా ఖండించారు మండల కేంద్రమైన బోనకల్ లో విలేకరలో శనివారం మాట్లాడుతూ ఆంజనేయ స్వామి గుడిలో మ్రొక్కినందుకు దళిత యువకుడు పై దాడి చేసి కొట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన హెచ్చరించరు దళిత కులం చెందినవారు ఆంజనేయ స్వామి గుడి లోపలికి పోతే తప్పేంటని ఆయన అన్నారు గుడిలోకి పోయి మొక్కినందుకు బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు దాడి చేయటం విచక్షణ రహితంగా కొట్టటం ఎక్కడ సంస్క ృతని ఆయన మండిపడ్డారు వీరావణితల కన్నా గడ్డ తెలంగాణ గడ్డని అలాంటి గడ్డమీదకి మత టెర్రరిస్టులు రావడం మతం, దేవుళ్ళ పేరిట హింసను సృష్టించి దళిత సామాజిక బిడ్డలపై దాడి చేయటం ఏంటని ఆయన ప్రశ్నించారు జైశ్రీరామ్ అనే నినాదం అనే వరకు చిత్ర హింసలు పెట్టటన్నీ తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి దాడికి పాల్పడిన దుండగులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని వారు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదు

- తప్పుడు నివేదిక ఇచ్చిన కార్యదర్శులను సస్పెండ్ చేస్తాం
- దళారులకు డబ్బులు ఇచ్చేది లేదు
- నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు..
- కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట
- 105 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన పాయం
- రూ.1 కోటి 5,12,180 విలువ గల చెక్కుల పంపిణీ

బూర్గంపహాడ్, మే 4,(ప్రభాతవార్త):





తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావాలని గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ ఇల్లు ప్రతిష్టాత్మకంగా మంజూరు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూర విషయంలో అవకతవకలు జరిగితే సహించేది లేదని బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ముజాహిద్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పైలట్ ప్రాజెక్టు పంచాయతీ అయినా సోంపల్లి మినహా మిగతా 17 పంచాయితీలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో పారదర్శకంగా ఎంపిక ఉండాలని ఎంపిక చేసిన పేర్లను పంచాయతీ నోటీసు బోర్డులో పెట్టాలని సూచించారు. నోటీస్ బోర్డ్ లో పెట్టిన పేర్లలో ఎవరైనా ఎవరి పేరైనా అర్వత లేకుండా ఉన్నట్లయితే అట్టి పంచాయతీకి సంబంధించిన కార్యదర్శులు సస్పెండ్ చేస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సర్వే పారదర్శకంగా ఉండటమే కాకుండా ప్రతి కార్యదర్శి ఒకటికి రెండుసార్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు స్వతాగా పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి ఎంపిక చేసే విధంగా చూడాలన్నారు. మధ్య దళారులను ప్రోత్సహించిన వారి మాటలను నమ్మి నచ్చినవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన అట్టివారిని సస్పెండ్ చేయడం తప్పదన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో కానీ, రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తులు చేసుకున్న వారు కానీ మధ్య దళారులను నమ్మవద్దని ఎవరైనా మేము ఇప్పిస్తామని చెప్పి మాయమాటలతో డబ్బులు వసూలు చేస్తే నేరుగా తనను సంప్రదించాలని అట్టివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదకు సంక్షేమ పథకాలు ఇంటికి అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తుందని దళారీ వ్యవస్థను ప్రోత్సహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉచిత బస్సు ప్రయాణం, మహిళా పేరుమీద ఇందిరమ్మ ఇల్లు, ఇందిరా క్రాంతి పథకం కింద ఆర్టీసీ నూతన బస్సులు, డ్వాక్రా రుణాలు, ఇలా అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. పేదల సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమవుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం దళారులను ప్రోత్సహించి ఉన్నవాడికే దోసి పెట్టి పేదవాడిని పక్కన పెట్టే విధానాన్ని అమలు చేసిందని అలాంటి పొరపాట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని నిరుపేద కుటుంబాలలో వెలుగును నింపే అందుకే ప్రతి పథకం పారదర్శకంగా సర్వే చేసి అమలు చేస్తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, పలు ఆసుపత్రులలో వైద్యం ఖర్చులకు ముందు ఎన్ఓసి చెక్కులు పంపిణీ , ఆరోగ్యశ్రీ పథకం అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి నిధులు మంజూరు కావడంతో త్వరలో నూతన భవనాలని నిర్మించి సేవలను మెరుగుపరుస్తామని నిత్యం డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చూస్తామన్నారు, బూర్గంపహాడ్ నుండి సోంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం కొనసాగుతుందని త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.అనంతరం 105 మందికి ఒక కోటి 5,12,180 రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జమలారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గింపుడి కృష్ణారెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన సతీష్, భజన ప్రసాద్, చల్లా వెంకటనారాయణ ,బీసీ నాయకులు దాసరి సాంబ ,చిప్ప రాజు, బూర్గంపహాడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సెనగ కిషోర్, వెంకట్రామిరెడ్డి, రమేష్, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి , నాగినేని ప్రోలు గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి , వీరభద్రా చారి, చిర్ర ప్రభాకర్, చిర్రా నాని ,పలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిళ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎఐయుకెఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

దమ్మపేట, మే 3, (ప్రభాతవార్త):



ఈనెల 25,26న జరగనున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రం దమ్మపేట మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో మహాసభల విజయవంతానికై శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ జాతీయ కమిటి కన్వీనర్ కెచ్చెల రంగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యలు పాల్గొని మాట్లాడుతూ జాతీయ మార్కెటింగ్ విధానాలు అనేవి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉందన్నారు. ప్రభుత్వ విధానాలతో సామాన్య ప్రజలకు ఏదీ అందుబాటులో లేదన్నారు. కేంద్రంలో బిజెప ప్రభుత్వం నూతన చట్టాల పేరుతో అనేక మార్పులు తీసుకువస్తే దానికి వ్యతిరేకంగా ఢిల్లీలో రైతులు అలుపెరుగని పోరాటం గడ్డకట్టే చలిలో చేశారని దీంతో బిజెపి వెనక్కి తగ్గినప్పటికి అరకొర మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కేంద్రం మరలా ఇష్టారాజ్యాన వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాతలు మారలేదన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా మోసం చేసిందో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ విధంగానే మోసం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు సరైన వేతనం చెల్లించక పోవడం వలన ఇక్కడి వారు ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని అన్నారు. ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా అఖిలభారత రైతు ఐక్య సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం సిఎల్‌సి రాష్ట్ర ఉపాధ్యఉలు కె రవి, జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి కిషోర్, అమర్లపూడ రాము, ముద్దా భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకం

- సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు బహిర్గతం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

కారేపల్లి మే 3 ప్రభాతవార్త :

సింగరేణి మండలం కారేపల్లి ఎస్బిఐ బ్యాంక్ సంబంధించిన ఒక కస్టమర్ సర్వీస్ పాయింట్ లో లావాదేవీలకు సంబంధించి విచారణ నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. వివరాల్లోకెళ్తే మండల పరిధిలో గల డ్వాక్రా గ్రూప్ సంబంధించి18/5/2023లో 25వేల రూపాయలు లోన్ డబ్బులను జమ చేయుటకు సి ఎస్ పి పాయింట్ కి వెళ్ళగా డబ్బులు తీసుకొని జమ చేసినట్లు రసీదు ఇచ్చారు. అయితే ప్రస్తుతం లోన్ ఎకౌంటుకు సంబంధించిన వివరాల కోసం బాధితురాలు బ్యాంకుకు వెళ్ళగా 20000 చెల్లించాలని చెప్పడంతో ఎకౌంటుకు సంబంధించిన లావాదేవీలను బ్యాంకుకు వెళ్లి పరిశీలించగా సి ఎస్ పి పాయింట్ లో తమ జమ చేసిన 25వేలలో 5000 రూపాయలు మాత్రమే ఎకౌంట్లో జమ చేసినట్లు గుర్తించారు. ఈ విషయమై మిగిలిన పైకము జమ చేయాలని గుర్తించడంతో బాధితులు సిఎస్పి పాయింట్ నిర్వాహకులను నిలదీశారు. అయితే విషయం బయటకు తెలియకుండా బాధితురాలతో మాట్లాడి మిగిలిన 20000 పైకం వాటికి సంబంధించిన వడ్డీని లోన్ అకౌంట్లో జమ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పలుమార్లు ఇదేవిధంగా దిలీశి పాయింట్ పై ఫిర్యాదులు వస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడంతో ఎస్బిఐ అధికారుల పనితీరుపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.ఇకనైనా బ్యాంక్ అధికారులు సి ఎస్ పి పాయింట్లపై నిఘా పెంచి ఇలాంటి మోసాలకు చేసేవారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు....ఈ విషయంపై ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కళ్యాణి వివరణ కోరగా సీఎస్పీ పాయింట్ పై వచ్చిన ఆరోపణలపై వారిని వివరణ కోరడం జరిగిందని అలాగే వారి పై అధికారులకు ఈ విషయం గురించి తెలపడం జరిగిందని తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా మెట్ట వెంకటేష్ నియామకం

అశ్వారావుపేట రూరల్, మే 3 ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ (బిజెపి) అశ్వారావుపేట మండల అధ్యక్షునిగా మెట్ట వెంకటేష్ నియామకం కాబడ్డారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధిష్టానం మెట్ట వెంకటేష్‌ను అశ్వారావుపేట మండల అధ్యక్షునిగా నియమిస్తు ఉత్తర్వులు జారీ చేసింది. మెట్ట వెంకటేష్ మండల అధ్యక్షునిగా నియామకం కావడం పట్ల అశ్వారావుపేట మండల బిజెపి నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ 10వ వార్షికోత్సవం



దమ్మపేట, మే 3 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేట సమీప మందలపల్లి రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 10వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హరి హర పుత్రులు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారికి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అదే విధంగా గణపతి హోమం, స్వామివారికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ జేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారికి అలంకరణ, అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామివారి భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలత జరిపారు. మద్యాహ్నం అయ్యప్ప స్వామి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



# ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి..

**- తరుగు పేరుతో రైస్ మిల్లర్లు నిలువు దోపిడీ..!**

**- సిపిఎం ఆధ్వర్యంలో రైతులు నిరసన..**

**కొణిజర్ల మే 03 ప్రభాతవార్త:**

గత వారం పది రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సిపిఎం మద్దతుతో పెద్ద మునగాలలో వరి ధాన్యం రైతులు కల్లాల్లో నిరసన వ్యక్తం చేశారు, సిపిఎం బృందం పెద్దమనగల గ్రామంలో పర్యటించి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు, కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు, తేమ పేరుతో రైతుల నుంచి మిల్లర్లు నిలువునా ఐదు నుంచి పది కిలోల వరకు తరుగు తీయడంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ప్రభుత్వం అధికారులు సహకారంతోనే దోపిడి చేస్తున్నారని, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు లు విమర్శించారు, తగిన స్థాయిలో తేమశాతం ఉన్న, గన్ని బస్తాలు సకాలం ఇవ్వకుండా, కాంటా వేసిన బస్తాలను లారీలలో పంపకుండా కాలయాపన చేస్తున్నారని, దీనివల్ల అకాల వర్షం తో రైతులు ధాన్యం తడిసిపోతుందని భయాందోళనలో ఉన్నారని తెలిపారు,



కొనుగోలు కేంద్రం సమస్యలను ఐకెపి మండల అధికారుల దృష్టికి ఫోన్ ద్వారా నాయకులు సమస్యలను తీసుకెళ్లారు, ప్రభుత్వ విధి విధానాల ప్రకారమే రైతుల ధాన్యం కోత లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు, కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొప్పుల కృష్ణయ్య, మంగా చెన్నారావు,జోనబోయిన అంజయ్య ,చింతనిప్పు నరసింహారావు, చెరుకుపల్లి మోహన్ రావు సిపిఐ మండల నాయకులు, అచ్చాన శ్రీనివాసరావు, గోపవరం సొసైటీ డైరెక్టర్ పాపగంటి సుదర్శనరావు, రైతులు పసుపులేటి శ్రీనివాసరావు, రాములు తదితరులు పాల్గొన్నారు,

# కామేపల్లిలో శివాలయం పునర్నిర్మాణానికి దాతలు సహకరించండి

**- ఈనెల 8న శంకుస్థాపన కార్యక్రమం**

**- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**- ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ**

**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లో శివాలయం పునర్ నిర్మా ణానికి దాతలు సహకరించాల ని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసిం ది.శనివారం కామేపల్లి లో ఆల య కమిటీ,గ్రామస్తులు సం యుక్తంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ మాట్లాడుతూ 160 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలావస్థకు చేరిం దని దాని స్థానంలో నూతనం గా భావితరాలకు ఆధ్యాత్మిక కేంద్రంగా అందించేందుకు శ్రీ గురు హరి హర మహా క్షేత్రం పేరుతో పునర్నిర్మాణానికి గ్రా మస్తులు,భక్తులు సంకల్పించా మని తెలిపారు.దానికి సుమా రు 4 కోట్ల రూపాయలు ఖర్చు వుతున్నట్లు అంచనాగా వేయ డం జరిగిందని అన్నారు.గ్రామ స్తులు,కమిటీ సభ్యులు అనేక మార్లు సమావేశమై భారీ నిర్మా ణానికి సమాలోచనచేసి నిర్మిం చ తలపెట్టామని దానికి దాత లు,భక్తులు,పరిసర ప్రాంత ప్రజ లు ఆర్థికంగా చేయూత నివ్వా లని,సహకరించాల్సిందిగా కోరారు.అందులో భాగంగా ఈనెల 8న ఉదయం ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయ నున్నట్లు తెలిపారు.శంకుస్థా పన కార్యక్రమం యోగిని చంద్ర కాళి ప్రసాద్ మాతాజీ వారి పర్యవేక్షణలో



జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు,రాజకీయ ప్రము ఖులు, భక్తులు,పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.శంకుస్థాప న కార్యక్రమానికి సంబంధిం చిన ప్రచార పత్రాలను ఆవిష్క రించారు.ఈ సమావే శంలో కమిటీ సభ్యులు మహంకాళి రాంనర్స య్య,దమ్మాలపాటి శివాజీ,కేశగాని నాగయ్య, మాజీ సర్పంచులు అజ్మీర హరి నాయక్,అజ్మీర రామ్ దాస్ నాయక్,జర్పుల రామారావు, అజ్మీర అర్జున్ నాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చ య్య,కొర్ర రాములు,భూక్య శ్రీ ను నాయక్,కోటగిరి రాము, ఎర్ర తిరుపతి రావు,భూక్య సీ తారాములు, శేషారావు, కృష్ణ మూర్తి,దీవెల రామనరస య్య,అమిరి బోయిన తిరుపత య్య,మనోజ్ కుమార్, శ్రవణ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మా రహదారులకు సీసీ ఏర్పాటు చేయండి

**- చినుకు పడితే చిత్తడే**

**- పేరుపల్లి కెసిఆర్ కాలనీవాసుల గోడు**

**కారేపల్లి మే 3 ప్రభాతవార్త :**



మా రహదారి మార్గాలు చినుకు పడితే బురదమయమై పాదచారులు సైతం నడవలేని దుస్థితిలో ఉన్నాయి మా సమస్యను అర్థం చేసుకొని రహదారి మార్గాలను సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం పేరుపల్లి గ్రామం పాత కెసిఆర్ కాలనీ 20 కుటుంబాల వాసులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారు భారీ వర్షాలు కురిస్తే ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నారు. కొద్దీ పాటి వర్షం పడిన రోడ్లు అన్నీ బురద మయం అయి నడిచే వీలు కూడా లేకుండా పోతుంది ప్రజాప్రతినిధులు నాయకులు కేవలం కాలనీ వాసులకి పరామర్శలు పలకరింపులు తప్ప పని చేసింది ? ఏమి లేదు అని కాలనీ వాసులు వా పోతున్నారు. వర్షాకాలంలో బుగ్గ వాగు కు ఒకేసారి వరద ఉధృతంగా రావడంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నారు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న మండల అధికారులు రాజకీయ నాయకులు మా సమస్యను పరిష్కరించడం లేదని పలువురు బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటి కైనా పాత కెసిఆర్ కాలనీ నీ దృష్టిలో పెట్టు కొని తాత్కాలికంగా ఎర్రమరం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని సిసి రహదారుల ఏర్పాటుకు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నిధులు మంజూరు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు

# ఇంటర్లో ప్రవేశానికి ఐదు నుండి ఆన్లైన్ దరఖాస్తులు

**కారేపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన కారేపల్లి లో గల ఆదర్శ పాఠశాల యందు మోడల్ వచ్చే విద్యా సంవత్సరానికి ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ కు ఈ నెల 5 నుంచి 20 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేస్కోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ తెలిపారు. కారేపల్లి లో శనివారం మాట్లాడుతూ కళాశాల యందు. ఫస్టియర్లో ఎంపీసీ40, బైపీసీ,40 సీఈసీ 40 సీట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 22న స్కూళ్లవారీగా అప్లై చేసినవారి లిస్టులు రిలీజ్ చేస్తామని, 26న సెలక్షన్ లిస్టు రిలీజ్ చేస్తామని వెల్లడించారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 27 నుంచి 31 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. జూన్ 2 నుంచి క్లాసులు ప్రారంభిస్తామని 3. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

**తల్లాడ, మే 03, ప్రభాతవార్త**



తల్లాడ మండలంలో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని అన్నారుగూడెం, నరసింహారావుపేట, గోపాల్పేట గ్రామాల్లో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఇరవై రోజుల నుంచి ధాన్యం రాశులు పోసి కొనుగోలు కోసం రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉందన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచుల సరఫరా చేయకపోవడంతో కాటాలు వేయడం లేదని, కాటాలు వేయాలంటే గన్ని సంచులు అవసరమైన మేరకు రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లమోతు మోహన్రావు, బొంతు సమత, పేరసాని వెంకటేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, కృష్ణయ్య, చీకటి వెంకటేశ్వరరావు, కృష్ణ, రాజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యలను ఫోన్ ద్వారా బొంతు రాంబాబు వివరించగా గన్ని సంచులు సరఫరా చేసి కాటాలు సకాలంలో అయ్యేలా చూస్తామని అధికారులు హామి ఇచ్చారు.

# గుత్తికొండ వినోద్ కుటుంబానికి న్యాయం చేయాలి

**తల్లాడ, మే 03, ప్రభాతవార్త**



ముగ్గురు ప్రాణాలను బలి తీసుకున్న గ్యాస్ సిలిండర్ లీకేజి దుర్ఘటన బాధితుడు గుత్తికొండ వినోద్ కుమార్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సిపిఐ (ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల పాత మిట్టపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాపించడంతో గుత్తికొండ వినోద్, నాయనమ్మ సుశీల, ఇద్దరు కుమారులు వరుణ్, తరుణ్, ఇద్దరు మేనకోడళ్ళు లింసి, ప్రిన్సి మొత్తం ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో నాయనమ్మ సుశీల, ఇద్దరు కుమారులు వరుణ్, తరుణ్ ముగ్గురు చికిత్స పొందుతూ మృతిచెందారు. ఇద్దరు మేనకోడళ్ళు లింసి, ప్రిన్సి హైదరాబాద్ ఉస్మానియా హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. హాస్పటల్ ఖర్చులు భరించలేక గుత్తికొండ వినోద్ ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. సిపిఐ (ఎం) బృందం, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, తల్లాడ మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఇందోజు సత్యమూర్తి, షేక్ అక్బర్, కళ్యాణపు కృష్ణయ్యలు శనివారం పాత మిట్టపల్లి గ్రామం వెళ్ళి తీవ్ర గాయాలతో ఇబ్బందిపడుతున్న గుత్తికొండ వినోద్ను పరామర్శించారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గుడిమెట్ల మోహన్రావు, రజిత రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ భార్య రేవతి, అమ్మ నిర్మల, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జేవిఆర్‌ఓసిలో ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సత్తుపల్లి మే 3 ప్రభాతవార్త :**

ఐఎన్టీయూసీ 79వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ సూచనలు మేరకు సత్తుపల్లి జేవిఆర్‌ఓసి లో ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ ఎన్ రామారావు ఆధ్వర్యంలో శనివారం ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ సెక్రటరీ రావి నాగేశ్వరావు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సీతారామరాజు అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కోటేశ్వరరావు సురేష్ బుల్లెట్ఐ వి రెడ్డి ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్ టెంపుల్ కమిటీ మెంబర్ తిరుమల రావు మేకల సందీప్ క్యాంటీన్ కమిటీ మెంబర్ రామచందర్ శ్రీకాంత్ బాలకృష్ణ కొమరయ్య లింగమూర్తి సతీష్ రాంబాబు మేకల సందీప్ కొమురయ్య కాజా భాష కృష్ణ చారి రాంబాబు మురళి రమేష్ పొట్టి కిరణ్



నరేందర్ సుధాకర్ రెడ్డి షట్ ట్రిక్ బాబు శ్రీను గాలి వెంకటేశ్వర్లు రషీద్ నాగేశ్వరావు ఐ ఎన్ టి యు సి కార్యకర్తల హాజరయ్యారు.

# ఆపరేషన్ ఖగార్‌ను ఆపాలి...

**- మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి...**

**- ప్రశ్నించే వారిని భయపెట్టడం, చంపటమే మోడీ సర్కార్ లక్ష్యమా..?**

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు**

**పెనుబల్లి, మే 03, ప్రభాతవార్త:**

మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ ఖగార్ ను ఆపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు అన్నారు. మండల పరిధిలోని లంకపల్లి సెంటర్ నందు సిపిఎం ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ఆపాలని శనివారం నిరసన కార్యక్రమంలో భాగంగా రాస్తారోకో, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ దోపిడీ వర్గాలకు మావోయిస్టులు వ్యతిరేకంగా ఉన్నారని, అందుకే కేంద్ర ప్రభుత్వం వారిపై అణచివేత చర్యలకు పూనుకుంటుందని, ఆదివాసీ ప్రాంతాల్లో పోలీస్ క్యాంప్ లు ఏర్పాటు చేసి, సుమారు 25 వేల మిలటరీ దళాలను దించి, ఆదివాసీల ప్రాణాలను తీస్తున్నటువంటి ఘటనలు అనేక ఉన్నాయని, కేంద్ర



ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ తక్షణమే నిలుపుదల చేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మావోయిస్టుల పోరాటాన్ని సామాజిక కోణంలో చూడాలని, ప్రజాస్వామ్య దేశంలో ఇంత నిరంకుశం చేయటం సబబు కాదని, గిరిజనుల ప్రాణాలు హరిస్తున్న ఆపరేషన్ ఖంగారు ని తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడవుల్లో ఉన్న ఆదివాసి మహిళలపై లైంగిక దాడులు, పురుషులను చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట.విశ్వనాథం, సిపిఎం నాయకులు గుడిమెట్ల బాబు, పోతిని బుచ్చయ్య, చిలక రమణ, పోతేనీ కొరయ్య, సరస్వతి, పద్మ, హనుమంతరావు తదితరులు నాయకత్వం వహించారు.

# పోడు భూములకు పట్టాలి ఇవ్వండి...

**- గిరిజనులతో కలెక్టర్‌ను కలిసిన సిపిఐ దండు...**

**సత్తుపల్లి మే 3 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు శనివారంవినతి పత్రం ఇవ్వడం జరిగింది. చెరుకుపల్లి తుమ్మల నగర్ గ్రామాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ని శనివారం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత 35 సంవత్సరాలుగా గిరిజనులు పోడు కొట్టి సాగు చేసుకుంటున్న భూములను గత టిఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల పేరుతో ఊడగొట్టి అడ్డుకున్న వారిపై అక్రమంగా కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని జిల్లా కలెక్టర్ కి వివరించడం జరిగింది. పేద గిరిజనలైన వారి పట్ల ఫారెస్ట్ అధికారులు కనీసం మానవత్వం మరిచి సాగు చేసుకుంటున్న భూములు భూముల్లో మొక్కలు నాటడానికి ప్రయత్నిస్తే గిరిజనులు అడ్డుకున్నారని వారిపై కేసులు పెట్టారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్



దయానంద విజయ్ కుమార్ సమక్షంలో కలెక్టర్కు దండు ఆదినారాయణ వివరించడం జరిగింది. స్పందించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ అట్టి భూములపై విచారణ జరిపి గిరిజనులకు చెందే విధంగా చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ అధికారులు అతిగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తప్పవని గిరిజనులకు వారు మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చినట్లు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య తాటి రాజమ్మ భద్రమ్మ రాజు కూరంభద్రమ్మ రాధ 20 మందికి పైగా గిరిజనులు కలెక్టర్ ను కలవడం జరిగింది.

# మేరమ్మ, సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణానికి విరాళం

**కల్లూరు, మే 03, ప్రభాతవార్త:**



హనుమతండ గ్రామ వాస్తవ్యులు ధరావత్ రాందాస్ మేరమ్మ అమ్మవారు, సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణానికి రూ. 11,000/ విరాళంగా శనివారం అందించారు . ఈ సందర్భంగా రాందాస్ , వారి కుటుంబానికి మేరమ్మ అమ్మవారు, సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులు ఎల్లప్పుడు వుండాలని సంత్ శ్రీ సేవాలాల్ లక్ష్మీపురం గోర్ సేన తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కల్లూరులో సందడి చేసిన పిడమర్తి రవి



**కల్లూరు, మే 03, ప్రభాతవార్త:**

డాక్టర్ పిడమర్తి రవి శనివారం కల్లూరు లో సందడి చేశారు. విఎమ్. బంజరలోని కొందరు మిత్రులతో కలిసిన పిడమర్తి రవి అనంతరం కల్లూరులోని చౌదరి హోటల్ సామన్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మామిడి తోట కూలీలతో కలిసి సరదాగా గడిపి మామిడిపండ్లు కొన్నారు.




# యువతకు ఆదర్శం ఏఐవైఎఫ్

**- సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్కే.హమీద్**




**వేంసూర్, మే 3, ప్రభాతవార్త :**

యువతను సన్మార్గంలో నడిపించడంలో బాధ్యతయుతమైన పాత్ర పోషించి, సమాజంలో చెడుపై పోరాటాన్ని సాగిస్తూ ఉద్యోగ ఉపాధి కల్పన కోసం దేశభక్తి కలిగిన యువకులను తయారు చేయడంలో ఏఐవైఎఫ్ ఎల్లప్పుడూ ముందే ఉంటుందని, ఏఐవైఎఫ్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్కె. హమీద్ అన్నారు. ఏఐవైఎఫ్ 66వ వార్షికోత్సవం వేంసూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ యువత నేడు బాధ్యతలు విస్మరించి చెడు మార్గాల వైపు పయనిస్తున్నారని మద్యపానం, ధూమపానం, గంజాయి, బెట్టింగు లాంటి వాటికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ పోరాడుతుందని హమీద్ అన్నారు. ప్రపంచకరణ మోజులో యువత నేడు తీవ్రంగా నష్టపోతున్నారని, రానున్న కాలంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో యువతను సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం, విద్యా ఉద్యోగ ఉపాధి కల్పన కోసం, పెద్ద ఎత్తున పోరాటాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి అజయ్, వెంకటేష్, ఆనంద్ కిషోర్, ప్రసాద్ రాజేష్ రెడ్డి ,సతీష్, వెంకట్ కార్తీక్ తేజ ,సాయి ,తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**పెనుబల్లి, మే 03, ప్రభాతవార్త:**

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగారపు కిషన్ రెడ్డి ఆదేశానుసారం జన గణనలో భాగంగా కులగణన నిర్వహించాలని కేంద్ర క్యాబినేట్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ మోడీ క్యాబినెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు మేరకు పెనుబల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహరావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి శనివారం వి.యం. బంజర రింగ్ సెంటర్ నందు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సుదన్, జిల్లా కౌన్సిలర్ ఒరుగంటి రాము, నాయుడు గోవర్ధన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, గాయం నాగరాజు , సత్యనారాయణ రెడ్డి, కోటా సుధాకర్, రామారావు, కిరణ్, కె. మధన్ మోహన్, ఎ. వినయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకే బిజేపి జనగణన, కులగణన

**- బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడి**



**నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:**

సమాజంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే కేంద్రం లోని ప్రధాన మంత్రి నరేంద్రమోడి బిజేపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణన, కులగణన చేయాలని నిర్ణయించిందని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ నున్నా రవికుమార్ వెల్లడించారు. దేశ వ్యాప్తంగా జనగణన, కులగణనను చేపట్టాలని కేంద్ర బిజేపి ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో కేంద్ర క్యాబినెట్ దేశ వ్యాప్తంగా జనగణన, కులగణన చేపట్టాలని నిర్ణయించడం పట్ల నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ హర్షం వ్యక్తం చేస్తూ శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ప్రధాన మంత్రి నరేంద్రమోడి చిత్రపటంకు బిజేపి నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ గత 70 ఏళ్ళుగా ఏనాడు కూడా కాంగ్రేస్ ప్రభుత్వం జనగణన, కులగణన చేపట్టలేదని ఆయన అన్నారు. బిజేపి పార్టీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రేస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఒత్తిడి వల్లనే జరిగిందని కాంగ్రేస్ నాయకులు చెప్పుకోవడం హస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్టంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రేస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పులు, తడకలుగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. రాష్టంలో సగం జనాభాను కూడా సర్వే చేయకుండా తప్పుడు లెక్కలు చూపారని ఆయన విమర్శించారు. అలాగే, బిసిలలో ముస్లీం సమాజాన్ని కలపడంను బిసి సమాజం వ్యతిరేకిస్తోందని ఆయన అన్నారు. రాష్టంలో కాంగ్రేస్ ప్రభుత్వం చేసిన సర్వే లెక్కలలో ఒక్క క్రైస్తవుడు కూడా లేకపోవడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పుడు కేంద్రం నిర్వహించే జనగణన, కులగణన సర్వేలో ఖచ్చితంగా అన్ని లెక్కలోకి తీసుకుని ప్రతి ఒక్కరి లెక్క తెలయజేస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా, మండల నాయకులు మన్నె కృష్ణారావు, కోటి హనుమంతరావు, చావా కిరణ్, షేక్.షరీపుద్దీన్, మన్నె రాధాకృష్ణ, కాళంగి వెంకటేశ్వర్లు, నున్నా వెంకటేశ్వర్లు, పుల్లయ్య, మల్లెబోయిన గోవిందరావు, మీగడ గోపి, సూరేపల్లి జ్ఞానరత్నం, మలిఖార్జున్, కట్ట అప్పారావు, కందరబోయిన గోపి, కొండా హర్ష, తంగెళ్ళ సతీష్ , తోగాటి నాగాచారీ, మండల బిజేపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రమణమ్మ, మహిళా నాయకులు సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిభిరంను సద్వినియోగం చేసుకోండి

**-ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి**



**నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:**

ఈ నెల 18వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవన్) నందు పూతక్కి గంగాధర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ప్రజల మారుతన్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వలన వివిద రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆయన అన్నారు. యుక్త వయస్సు నుంచి బిపి, షుగర్, ధైరాయిడ్, జీర్ణకోశ వ్యాధులు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులతో పాటు ఇంకా అనేక రకాల వ్యాధులు సంక్రమిస్తుండటం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. చిన్న,సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తులు, చిరు వ్యాపారాలు చేసుకుని జీవించే సామాన్య ప్రజలకు వ్యాధులు సంక్రమిండం వలన వైద్య ఖర్చులు భరించడం చాలా కష్టతరంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సమాజమే దేవాలయంగా, ప్రజలే దేవుళ్ళుగా భావించి, సామాజిక సేవా భావంతో నిరంతరం రాజకీయాలకు అతీతంగా కష్టజీవులు, చిన్న,సన్నకారు రైతుల పక్షాన జీవితాంతం పోరాడిన అమరజీవి స్వర్గీయ నూతక్కి గంగాధర్‌రావు పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత 28 నెలలుగా నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు ప్రతి నెల రెండవ ఆదివారం వైద్య నిపుణుల చేత ఉచిత వైద్య సేవలను అందించడంతో పాటు బిపి, షుగర్, గ్యాస్, బ్లడ్‌క్యాన్సర్‌లకు సంభందించిన మందులు నెలకు సరిపడా కేవలన రూ.100లుకే అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. వాటితో పాటు ప్రతి నెల ఉచిత కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 18వ తేదీన ఉచిత మెగా వైద్య శిభిరంను ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంలో వివిద రంగాలకు చెందిన వైద్య నిపుణులు డాక్టర్ ఏటుకూరి రామారావు, డాక్టర్ లింగా సాయిభార్గవ్, డాక్టర్ మురుకొండ వినోద్‌బాబు, డాక్టర్ దొంతల అభిషేక్, డాక్టర్ బుగ్గవీటి గౌతమ్, డాక్టర్ పి.చంద్రశేఖర్, డాక్టర్ గుడిపూడి రాజేష్, డాక్టర్ కొల్లి అనుదీప్, డాక్టర్ కురెల్లి పవన్‌కళ్యాణ్ పాల్గొని రోగులకు వైద్య సేవలను అందిస్తారని ఆయన చెప్పారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్‌లు 9490098225, లేదా, 9030897480, లేదా 9949592544 లేదా 9110364581 లలో సంద్రించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కేవి రామిరెడ్డి, సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యంను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

**-బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్**



**నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన తడిచిస ధాన్యాంను ఎలువంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ ఆధ్వర్యంలో బిజేపి నాయకుల బృందం వినతిపత్రంను అందచేసారు. ఈ సందర్బంగా చావా కిరణ్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు అమ్ముకునేందుకు తీసుకు వచ్చి 20 రోజులైనా కాంటాలు వేయడబం లేదని, కాంటాలు వేసిన బస్తాలను మిల్లులకు తరలించడం లేదని ఆయన చెప్పారు. మిల్లర్‌లు ధాన్యంను అరకేజీ కట్‌చేసినా జైలుకు పంపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పినా మంత్రి మాటలను మిల్లర్‌లు లెక్కచేయడం లేదని ఆయన అన్నారు. మిల్లర్‌లు, అధికారులు, కుమ్మక్కై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల మండల స్దాయి అధికారులు మిల్లర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మిల్లర్‌లు ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పినప్పటికి మిల్లర్లఉ అలసత్వం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలేరు నియోజకవర్గం ఇంఛార్జ్ నున్నా రవికుమార్, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా, మండల నాయకులు మన్నె కృష్ణారావు, కోటి హనుమంతరావు, చావా కిరణ్, షేక్.షరీపుద్దీన్, మన్నె రాధాకృష్ణ, కాళంగి వెంకటేశ్వర్లు, నున్నా వెంకటేశ్వర్లు, పుల్లయ్య, మల్లెబోయిన గోవిందరావు, మీగడ గోపి, సూరేపల్లి జ్ఞానరత్నం, మలిఖార్జున్, కట్ట అప్పారావు, కందరబోయిన గోపి, కొండా హర్ష, తంగెళ్ళ సతీష్ , తోగాటి నాగాచారీ, మండల బిజేపి మహిళా మోర్చా అధ్యక్షురాలు రమణమ్మ, మహిళా నాయకులు సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**కూసుమంచి, మే 3 (ప్రభాతవార్త) :**

కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుందని, కాంగ్రెస్, వామపక్షాలు కులగణనకు తొలినుంచీ వ్యతిరేకమేనని బీజేపీ నాయకులు అన్నారు. శనివారం కూసుమంచి మండలకేంద్రంలోని ప్రధాన సెంటర్లో బీజేపీ ప్రభుత్వం తీసుకున్న దేశవ్యాప్త కులగణన నిర్ణయం స్వాగతిస్తూ బీజేపీ నాయకులు ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ అధ్యక్షురాలు పుణ్యవతి మాట్లాడుతూ కులగణన దేశంలో బీజేపీ తోనే సాధ్యమన్నారు. అనంతరం కూసుమంచి మండల ఇన్ చార్జ్ రేఖసత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు, కులగణన చేపట్టనున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. దేశంలో కాంగ్రెస్, వామపక్షాలు కులగణనకు పూర్తి వ్యతిరేకమన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, బీజేపీ ఖమ్మం జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు రవిరాథోడ్, జిల్లా కార్యదర్శి హాట్యా నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్నం ప్రభాకర్, గుండా ఉపేందర్ రెడ్డి, మహేందర్ నాయక్, నరేష్ దమళ్ళ ప్రభాకర్, వెంకన్న, వీరన్న, బద్దం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, వేణు, వినోద్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ జాతీయ జండాను దగ్ధం చేసిన బిజెపి నేతలు



**నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:**

కశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రవాదులు అమానుషంగా జరిపిన మారణ కాండ దాడులను నిరసిస్తూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం నెలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు పాకిస్తాన్ జాతీయ జండాను దగ్ధం చేశారు. పాకిస్థాన్ డౌన్, డౌన్ అంటూ వారు నినాదాలు చేసారు. అనంతరం కేంద్ర బిజెపి ప్రభుత్వం క్యాబినెట్ జనగన, కులగణన పై తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్లెక్సీ కి వారు పాలాభిషేకంచేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నే కృష్ణారావు, మండల నాయకులు మల్లేభోయిన గోవిందరావు, కోటి హనుమంతరావు, తంగెళ్ల సతీష్, తొగటి నాగా చారి, కందర బోయిన గోపి, కొండా హర్ష, మన్నే రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

- 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి
- అన్ని ఏరియాల జీఎంలతో సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్





కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త: ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని ఛైర్మన్ సూచించారు. ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని మరియు ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా మరియు నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ మరియు పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.


# ప్రాణం ఖరీదు 7.50 లక్షలు...

- హాస్పటల్లో కాలం చెల్లిన మందులు సూదులు...
- హాస్పటల్ని తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ
- తనిఖీల్లో వెలుగు చూసిన నిజాలు..



సత్తుపల్లి మే 3 ప్రభాతవార్త : సత్తుపల్లి పట్టణంలోని ట్రీట్ రెస్టారెంట్ సమీపంలోని ఎస్ వి సి ప్రైవేటు హాస్పటల్లో వైద్యం కోసం వచ్చి చేరినట వివాహిత మహిళ వైద్యం వికటించి మృతి చెందిన సంఘటన గురువారం పట్టణంలో సంచలనం కలిగించి న సంఘటన విధితమే.మహిళకు ఆపరేషన్ చేసిన మరుసటి రోజే మృతి చెందటంతో విషయం తెలుసుకున్నబంధువులు హాస్పటల్లో వద్దకు వచ్చి హాస్పటల్ పై దాడి చేసే ప్రయత్నం కు పాలు పడటంతో పోలీసులు సైతం భద్రతగా వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆ ప్రాంతంలో ఉద్రిక్తత ఉత్కంఠ తల మధ్యహరా కాయటం జరిగింది. బంధువులు సైతం వైద్యుడు నిర్లక్ష్యం వల్లే మహిళ పామర్తి జోత్స్న మృతి చెందిందని ఆరోపిస్తున్నారు. పట్టణంలో ప్రైవేటు వైద్యశాలలో ఇటీవల కాలంలో దాదాపు పదిమంది వరకు మృత్యువాత చే చందగా వైద్యులు కొందరు సిండికేట్ గా తయారై ప్రాణాలను వెలగట్టి వారి బంధువులకి అందించి తప్పించుకుంటున్నారనేది తీవ్రంగా ప్రచారం జరుగుతుంది తప్ప అట్టివారిపై వైద్య శాఖ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఆ శాఖ తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు . అదే తరహాలో గురువారం జరిగిన మహిళ మృతి విషయంలో అదే వీధిలో ఉన్న ఓ వ్యక్తి పెద్దమనిషిగా వ్యవహరించి ప్రాణ ఖరీదు7:50 లక్షల రూపాయలకు ఖరీదు గట్టి ఏ విధమైన కేసు లేకుండా మమ అనిపించినట్లు ప్రచారం జరుగుతుంది.

**హాస్పటల్లో తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ...**



పట్టణంలోని ట్రీట్ రెస్టారెంట్ సమీపంలో ఉన్న ఎస్ వి సి ప్రైవేట్ హాస్పటల్లో ఆంధ్రప్రదేశ్ లోని చింతలపూడి మండలం కోటపాడు గ్రామానికి చెందిన పామర్తి జోష్న అనే వివాహిత మహిళ ఆపరేషన్ అనంతరం తెల్లవారే మృతి చెందిన విషయం పత్రికల్లో సైతం రావడంతో స్పందించిన సత్తుపల్లి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సీతారాం శనివారం ఎస్ వి సి




హాస్పటల్ లో తనిఖీ చేశారు. ఈ హాస్పటల్లో ఆయన పరిశీలించిన మందులు ఇంజక్షన్లు సైతం కాలం చెల్లినవిగా గుర్తించి ఎందుకు వాడుతున్నారు వీటిని అని అడగ్గా అవన్నీ సొరుగు ల్లో ఉన్నాయండి వాడట్లేదు అని సిబ్బంది ఆయనకు సమాధానం ఇచ్చారు. అలాగే ఎంబిబిఎస్ కి ఆపరేషన్ చేసే అర్హత లేదని, పైగా ఆపరేషన్ థియేటర్ సైతం ఒక ఇరుకు గదిలా ఉందని, తదితర ఆయన



తనిఖీల్లో ఆస్పత్రిలో ఇస్తూపోయే విషయాలు ఆయనకు వెలుగులోకి వచ్చాయి. ఈ వైద్యశాలలో ఎంబిబిఎస్ అర్హత ఉన్న డాక్టర్ సరికొండ హర్షిత్ ను జనరల్ వైద్యం చేయాలి తప్ప ఆపరేషన్ అనుమతి లేదని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సీతారాం మందలిచ్చారు. అలాగే ఆసుపత్రిలో కాలం చెల్లిన మందులు చిరంజీలు, తదితర వాటినే నోట్ చేసుకొని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సీతారాం విలేకరులకు తెలిపారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి....
- వడగాలులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త: ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు.ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపీని దరించాలని, ద్విచక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడ కోవచ్చన్నారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

# పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది...

రుద్రంపూర్, మే 3 - ప్రభాతవార్త: కష్టపడుతూ కాదు ఇష్టపడుతూ పనిచేస్తే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అలాంటి వ్యక్తులలో కళ్యాణ్ ఒకడని కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ అన్నారు. శనివారం ఏరియాలోని సివిల్ కార్యాలయంలో ఓవర్సీర్స్ గా విధులు నిర్వహిస్తున్న పసుపులేటి కళ్యాణ్ తెలంగాణ ప్రభుత్వం 2022లో టీఎస్ పీఎస్ ద్వారా నిర్వహించిన ఏ. ఈ, జే టి ఓ పరీక్షలకు ఉత్తీర్ణుడై, ఆర్ అండ్ బి లో జే టి ఓ గా ఎంపిక వెళుతున్న ఆయనకు కాంట్రాక్టర్లు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పుష్పగుచ్చానంద చేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉంటూ తన పనుల పట్ల చిత్తశుద్ధిగా వ్యవహరించడమే కాకుండా అంకితభావంతో పనిచేసే అందరు మన్ననలు అందుకున్నాడని భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ డివైస్ ఎస్. ఈ అమృతరామయ్య, రాజారాం, సూపర్వైజర్ శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది మోహన్, ఉమర్, కాంట్రాక్టర్లు గుట్ట కింద శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సంపత్ రెడ్డి, గూడెల్లి యాకయ్య, ఈశ్వర్, శివ, క్రాంతి, కుమారస్వామి, షకీల్, మహబూబ్ పాషా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.